తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
24 జూలై 2026
పేజీలు : 8
Follow :

# తెలంగాణ గుండెచప్పుడు సింగరేణి..

○సింగరేణితో తెలంగాణ ప్రజలది భావోద్వేగ బంధం..
○ప్రైవేటు పోటీని తట్టుకునేలా ఉత్పత్తి వ్యయం తగ్గించాలి..
○సత్తుపల్లి ఓసిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క క్షేత్రస్థాయి పరిశీలన..



**గోదావరిఖని, జనంసాక్షి :**
పోటీ ప్రపంచంలో సింగరేణి క్యాలరీస్ సంస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వ్యాపార విస్తరణ ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి తెలంగాణకు ఆత్మలాంటిది.. కార్మికులు, ప్రజలతో 130 ఏళ్ల చరిత్రకలిగిన సింగరేణితో భావోద్వేగ అనుబంధం ఉందని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవడమే కాకుండా, రాబోయే తరాలకు లాభదాయకంగా అందించడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. సత్తుపల్లిలోని సింగరేణి ఒపెన్ కాస్ట్ బొగ్గగనిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరిశీలించారు. గనిలో బొగ్గు లభ్యత, పరిమాణం, బొగ్గు క్వాలిటీని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా
ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, జెన్ కో సీఎండీ హరీష్, సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రూ, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, మాలోత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. మైనింగ్ నిర్వహణలో పాటిస్తున్న పద్ధతులు, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తు ప్రణాళికలను ప్రత్యక్షంగా చూడటానికే క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చినట్లు చెప్పారు. ఓవర్ బర్డెన్ అనేది మైనింగ్ లో బయటకు తీసే మట్టి, రాతి వ్యర్థం. బొగ్గు (కోల్) అనేది సింగరేణికి ప్రధాన రాబడి తెచ్చే అత్యంత విలువైన వనరుగా ఆయన చెప్పారు. కాంట్రాక్టర్లకు ఓబి తీసినా, బొగ్గు తీసినా వాల్యూమ్ ప్రకారమే బిల్లులు వస్తాయి కాబట్టి వారి దృష్టిలో రెండూ ఒక్కటే అనిపించవచ్చు. సింగరేణి యాజమాన్యానికి మాత్రం ఓవర్ బర్డెన్, బొగ్గు మధ్య ఉన్న వ్యత్యాసం చాలా స్పష్టంగా తెలిసి ఉండాలన్నారు. ఫేస్ వద్ద బ్లాస్టింగ్ జరిపి, లోడింగ్ చేసే సమయంలో బొగ్గులో ఓవర్ బర్డెన్ మట్టి, రాళ్ళు కలవకుండా చూడాలన్నారు. ప్రతీ షావల్ దగ్గర, ప్రతీ లోడింగ్ పాయింట్ దగ్గర మన అధికారులు ఉండి కంటిన్యూయస్ మానిటరింగ్ చేయాలన్నారు.
నాణ్యత లేని బొగ్గును రవాణా చేయడం వల్ల అనవసరమైన ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు పెరగడమే కాకుండా, థర్మల్ పవర్ ప్లాంట్లలో ప్రొడక్షన్ తగ్గిపోయి ట్రిప్ అవుతాయని అన్నారు. కల్తీ లేని నాణ్యమైన బొగ్గును మాత్రమే జెన్ కోకు ఇతర కస్టమర్లకు సరఫరా చేయాలని అధికారులకు సూచనలు చేశారు. .
ఒకప్పుడు బొగ్గు రంగంలో ఏకఛత్రాధిపత్యం ఉండేది. ఈ రోజు పరిస్థితి మారిందని అన్నారు. మార్కెట్‌లో ప్రైవేటు సంస్థలు పోటీకి వస్తున్నాయి. విదేశాల నుంచి 'ఇంపోర్టెడ్ కోల్' వస్తోందన్నారు. ఈ కాంపిటీటివ్ మార్కెట్ లో సింగరేణి నిలబడాలంటే అత్యంత నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయలని అన్నారు. అంతేకాక బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించడం ముఖ్యమని అన్నారు. గత పదేళ్ల కాలంలో కొత్త కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనకపోవడం వల్ల చాలా అవకాశాలను కోల్పోయామని చెప్పారు.ఒక కోల్ బ్లాక్ వేలంలో దక్కించుకుని, అక్కడ భూసేకరణ, అటవీ అనుమతులు సాధించి మైనింగ్ ప్రారంభించడానికి కనీసం 7 నుంచి 8 ఏళ్ల సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో సింగరేణి కనీసం 10 ఏళ్ల ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అన్నారు. రాబోయే పదేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరుగుతుంది? దానికి ఎంత బొగ్గు అవసరం? అనేదానిపై సింగరేణి యాజమాన్యం – జెన్ కో యాజమాన్యం కలిసి కూర్చుని ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాడిచర్ల–2, నైని వంటి బ్లాక్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఫారెస్ట్ అనుమతుల సమస్యలను వేగంగా పరిష్కరించామని అన్నారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా జరిగే నూతన కోల్ బ్లాక్స్ వేలంలో సింగరేణి పాల్గొనేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు.
ప్రపంచం మొత్తం ఈ రోజు గ్రీన్ ఎనర్జీ వైపు వెళ్తోంది. సింగరేణి కూడా కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా సోలార్ ఎనర్జీ రంగంలోకి వేగంగా అడుగులు వేయాలన్నారు. భవిష్యత్తులో థర్మల్ పవర్‌కు ప్రత్యామ్నాయంగా సోలార్, పంప్డ్ స్టోరేజ్, హైడ్రోజన్, న్యూక్లియర్ ఎనర్జీ వాడకం పెరుగుతుందని అన్నారు. దీనికి అనుగుణంగా సింగరేణి సోలార్ పవర్ ఉత్పత్తిపై మరింత దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు.
మైనింగ్ రంగంలో సింగరేణి సంస్థకున్న అపారమైన అనుభవం, నిపుణులైన సాంకేతిక శక్తి కేవలం బొగ్గుకే పరిమితం కాకూడదన్నారు. సెమీకండక్టర్లు, చిప్ తయారీకి అవసరమైన క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ అన్వేషణ, మైనింగ్ ప్రక్రియలోకి సింగరేణి ప్రవేశించాలని ఆయన పిలుపునిచ్చారు.
సింగరేణిని కాపాడుకుంటూ, లాభాల బాట పట్టిస్తూ, ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలైనా అందించడానికి సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం అన్నారు. అధికారులు, ఇంజనీర్లు మరియు కార్మికులు సమన్వయంతో పనిచేసి సింగరేణి ప్రభను మరింతగా వెలిగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# దశాబ్దాల కల నెరవేరింది..

○ఐదు లక్షల్లోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి
○ప్రభుత్వ ఆర్థిక సహాయం.. నెరవేరిన పేదల స్వప్నం
○అద్దె భారం.. ఇబ్బందులు దూరం
○సొంత ఇంట్లో సంబురం
○ఇప్పటివరకు 3,470 ఇండ్ల నిర్మాణాలు పూర్తి
○లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో రూ.216 కోట్లు జమ

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జులై 23 (జనంసాక్షి);**
అర్హులైన వారు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్మించుకోవాలనే సదుద్దేశంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంత ఇంటి కల నెరవేరతున్నది. రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయంతోనే లబ్ధిదారుల దశాబ్దాల కల సాకారమై వారి స్వగృహం సొంతమవుతున్నది. అద్దె భారం, ఇబ్బందులు దూరమై ఆ ఇందిరమ్మ ఇండ్లు ఆనందం, ఆత్మ గౌరవ ప్రతీకకు వేదికగా నిలుస్తున్నాయి. జిల్లాలో ఇప్పటివరకు 3,470 ఇండ్లు పూర్తి కాగా, రూ. 216 కోట్లు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయి.
అర్హులైన వారు సొంతిల్లు కట్టుకునేలా ఆర్థిక సాయం అందించి మద్దతుగా నిలవాలని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అర్హులు తమ సొంత స్థలంలోనే నిర్మించుకునేందుకు దరఖాస్తులు ఆహ్వానించి.. ఇండ్ల నిర్మాణానికి దశల వారీగా మొత్తం రూ. ఐదు లక్షలు అందజేస్తుంది.



**వేగంగా ఇండ్ల నిర్మాణాలు..**
ప్రజా ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. జిల్లా అధికార యంత్రాంగం పక్కా ప్రణాళిక ప్రకారం పథకాన్ని లబ్దిదారులకు అందిస్తూ.. వారి ఇబ్బందులు దూరం చేస్తుంది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ.. అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ.. పనుల్లో వేగం పెరిగేలా మార్గ నిర్దేశం చేస్తున్నారు. దీంతో
ప్రజా ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ తమ కలను సాకారం చేసుకుంటున్నారు.

**రూ. 216 కోట్లు బ్యాంక్ ఖాతాల్లో జమ**
మొత్తం ఇండ్లు 7,367మంజూరు చేశారు. 5,932 ఇండ్లకు ముగ్గు పోశారు. బేస్ మెంట్ స్థాయిలో 5,138 ఉన్నాయి. గోడల స్థాయిలో 4,534 ఉండగా, 4,229 ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉన్నాయి. 3,470 ఇండ్లు పూర్తి అయ్యాయి. లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో మొత్తం 216 కోట్ల రూపాయలు నేరుగా జమ అయ్యాయి. ఇండ్లు పూర్తి అయి.. పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు పూర్తి అయ్యాయి.

**ప్రభుత్వ సహాయం.. సద్వినియోగం..**
జిల్లాలోని చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు తమ సొంత స్థలంలో ప్రజా ప్రభుత్వం విడతల వారీగా



అందజేసిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని రూ. 5 లక్షలలోపే తమ సొంత ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని తమ దశాబ్దాల కలను నెరవేర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంతో పడుతున్న ఇబ్బందులు, అద్దె భారాలు దూరమై స్వగృహకల నెరవేరిందని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందించిన సహాయం లోనే అధికారుల సూచనల మేరకు లబ్ధిదారులు ప్రతి పనికి ప్రణాళిక ప్రకారం డబ్బులు ఖర్చు చేసి ప్రభుత్వ ఆర్థిక సహాయంతోనే ఇండ్లను పూర్తి చేసుకోవడం మంచి పరిణామం.

**ఐదు లచ్చల ఇల్లు అయింది..**

**మారుపాక నర్సవ్వ, కట్టలింగంపేట, చందుర్తి మండలం**
సొంత ఇల్లు లేక మస్తు కిరాయి ఇండ్లల్ల తిరిగినం. మాకు దేవునోలే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిరు. ఆల్లు ఇచ్చిన రూ. ఐదు లచ్చల్లోనే ఇల్లు అయింది. కిరాయి బాధలు తప్పినయి. మాకు ఇల్లు ఇచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీన్నన్నకు, కలెక్టర్ మేడమ్ అగ్రవాల్ కు పది వేల దండాలు.

**ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డం**

**పల్లికొండ మౌనిక, కట్టలింగంపేట, చందుర్తి మండలం**
నా పేరు పల్లికొండ మౌనిక. మేము సొంత ఇల్లు లేక చాలా ఇబ్బంది పడ్డం. అద్దె ఇంట్లో ఉండి కిరాయి చెల్లిస్తూ ఆర్థికంగా సమస్యలు ఎదురుకున్నాము. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి దరఖాస్తు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ. 5 లక్షల్లోనే ఇల్లు కట్టుకున్నాం. ఇల్లు ఇప్పించి.. ఆర్థిక సహాయం మంజూరు చేయించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గారికి ధన్యవాదాలు.

# ప్రతి విద్యార్థిలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**- 21వ శతాబ్దపు నైపుణ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- ఏఐ, ఐసీటీ ఆధారిత బోధనా విధానాలను సమర్థవంతంగా వినియోగించాలి**

**పెద్దపల్లి,జూలై 23(జనంసాక్షి) :** విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా లోని ప్రధ్నోపా ధ్యాయుల మూడురోజుల ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తన బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ప్రతి విద్యార్థి నిర్దేశిత లెర్నింగ్ అవుట్‌కమ్స్ సాధించేలా హెచ్ఎమ్ లు,రెమిడియలు తరగతులు నిర్వాహించాలన్నరు.ముఖ్యంగా చదవడం (రీడింగ్), రాయడం (రైటింగ్, )విమర్శనాత్మక ఆలోచన (క్రిటికల్ థింకింగ్), సమస్య పరిష్కార నైపుణ్యాలు (ప్రాబ్లం సేవింగ్ స్కిల్స్), కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి 21వ శతాబ్దపు నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించేలా బోధన కొనసాగించాలని తెలిపారు.అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి రిమీడియల్ తరగతులు నిర్వహించడం ద్వారా అవసరమైన విద్యా సహాయాన్ని అందించాలని, ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో అవసరమైన అభ్యసన సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు.మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత ప్రపంచం లో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్--ఏ1) వినియోగం , బోధనలో ఏఐ టూల్స్‌ను ఉపయోగించి సమర్థ వంతంగా నిర్వహించడం వంటి అంశాలపై రిసోర్స్ పర్సన్లు శిక్షణ అందించారు. అదేవిధంగా ఐసీటీ ఆధారిత బోధనలో భాగంగా దీక్ష (దీక్ష) యాప్ వినియోగం, శిక్షా ఫౌండేషన్ రూపొందించిన శిక్ష కో-పైలట్ వేదికను విద్యాబోధనలో ఉపయో గించే విధానాన్ని వివరించారు.బొమ్మలు, ఆటల ఆధారిత సైన్స్ బోధన, తరగతి గదిలో పాఠ్యపుస్తకాన్ని సమర్థవంతంగా వినియోగించడం, అభ్యాస దీపికలు, ప్రభుత్వం అందించే వర్క్‌బుక్‌ల వినియోగం, ప్రయోగాత్మక బోధనలో ల్యాబొరేటరీ మాన్యువల్‌ను తప్పనిసరిగా ఉపయోగించా ల్సిన అవసరాన్ని రిసోర్స్ పర్సన్లు అన్నపూర్ణ లక్ష్మణ్ రాగమై మల్లారెడ్డి, వివరించారు.శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులతో కలెక్టర్ ప్రత్యక్షంగా ముచ్చటించి, శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కృత్యాధారిత (యాక్టివిటీ బేస్డ్) బోధన ద్వారా విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన శిక్షణతో పోలిస్తే ఈ ఏడాది శిక్షణలో పొందుపరిచిన ముఖ్యాంశాలను మరోసారి పునశ్చరణ చేసుకుని, వాటిని తరగతి గదిలో అమలు చేసి విద్యార్థులను ఉత్తమ ప్రగతి దిశగా నడిపించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హె ఎం లు పాల్గొన్నారు.





# తెలంగాణ ప్రగతిలో కేటీఆర్ ముద్ర

**- బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. రాకేష్ - ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు**

**- నేటి ఇందిరా పార్క్ ధర్నాకు తరలిరండి**

పెద్దపల్లి,జూలై 23(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర సాధన, రాష్ట్ర భవిష్యత్తును టెక్నికల్, పారిశ్రామిక రంగాలలో అగ్రగామిగా నిలపడంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముద్ర ఉందని టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ కొనియాడారు. కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ముందస్తుగా ఘనంగా నిర్వహించాయి. రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఈనెల 24న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నీట్ వ్యతిరేక ఉద్యమంలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్దపల్లి నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, విద్యార్థి విభాగం, యువత పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో నీట్ పేపర్ లీకేజీకి కారణమైన బీజేపీ రాష్ట్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుల వద్ద దిష్టిబొమ్మలు దహనం చేయడం, నిరసనలు తెలపడం విడ్డూరమన్నారు. గ్రూప్-1 ఇంటర్వ్యూలకు పిలిచిన 3,200 మందికి పైగా అభ్యర్థుల వివరాలు ఇప్పటివరకు వెల్లడించకపోవడం, నీట్ పీజీ పరీక్షలో జీరో మార్కులు వచ్చిన వారికి కూడా వాలిడిటీ ఇస్తూ సీట్లు కేటాయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, స్వామి, ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి,పడాల సతీష్ గౌడ్, బింగి రాజు,మేడుదుల రాజ్ కుమార్,ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్,పెంచాల శ్రీకాంత్,శ్రీకాంత్,కంచి నాగరాజ్,దాసరి సతీష్, ఇరుగురాల స్వామి దాస్,సాయి,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# నీటి కుంటలపై 100% రాయితీ

## గడ్డం శ్యాం ప్రసాద్

**సుల్తానాబాద్,జూలై 23(జనంసాక్షి) :** మండల ప్రజా పరిషత్ కార్యలయం లో ఎంపీడీఓ ,అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలలో ఎల్నినో ప్రభావంతో రైతులు నీటి కుంటలు, ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతలు, ప్రతి గ్రామానికి రెండు చొప్పున నీటి కుంటలు 100 శాతం రాయితి పైన ఉపాధి హామీ పథకములో ఇవ్వడం జరుగుతుందని జిల్లాలోని ఉద్యాన రైతులు ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలతోటల సన్న, చిన్నకారు రైతులు నీటి కుంటలు తవ్వుకొని నీటిని సద్వినియోగం చేసుకోవాలని,మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు ప్రతి ఒక్కరు 100 శాతం లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లోఎంపీడీఓ దివ్య దర్శన్ రావు మండల వ్యవసాయ అధికారి పైడి తల్లి మండల్ ఇరిగేషన్ అధికారులు ఏ పీ ఓ, ఎం పీ ఓ మౌనిక పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి లో శిక్షణ పూర్తి

**- సర్పంచ్ ను సన్మానించిన పాలకవర్గం**

**పెద్దపల్లి,జూలై 23(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా నుండి సమాచార హక్కు చట్టం పై పెద్దపల్లి మండలం బ్రాహ్మణ పల్లి గ్రామ సర్పంచ్ మేకల రోజారాణి - విజయ్ కుమార్ ఎంపిక కాగా శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో పాలక వర్గం సర్పంచ్ ను శాలువ తో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయి లో బ్రాహ్మణ పల్లి గ్రామాన్ని పరిచయం చేసినందుకు గాను పాలకవర్గం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యవేక్షణతో ప్రభుత్వ సేవల్లో మరింత జవాబుదారీతనం రావాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

- **అంగన్‌వాడీలు, సంక్షేమ హాస్టళ్లు, పీహెచ్‌సీలలో సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి**
- **భూముల రీ సర్వేను ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించాలి**
- **రెవెన్యూ శాఖలో పెండింగ్ పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలి**
- **పెద్దపల్లి, ధర్మారం, జూలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,ధర్మారం,జూలపల్లి,జూలై 23(జనంసాక్షి) :** ప్రభుత్వ శాఖల పనితీరు క్షేత్రస్థాయిలో మెరుగుపడి ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.గురువారం పెద్దపల్లి, ధర్మారం, జూలపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ పెద్దపల్లి పట్టణంలోని ప్రగతి నగర్ ఎంపీపీఎస్ పాఠశాల, ప్రభుత్వ సమీకృత సంక్షేమ బాలికల హాస్టల్ సముదాయం,పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి ఎం.పీ.పీ.ఎస్, జడ్పీ.హెచ్.ఎస్, అంగన్‌వాడీ కేంద్రం, రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రాగినేడు జడ్పీ.హెచ్.ఎస్,బొంపల్లి జడ్పీ.హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాల, ధర్మారం మండలంలోని పైడి చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే, జూలపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, వంటి ప్రాథమిక నైపుణ్యాలు పూర్తిస్థాయిలో సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అదనపు బోధన అందించాలని, విద్యా ప్రమాణాల పెంపే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ప్రభుత్వ సమీకృత సంక్షేమ బాలికల హాస్టల్ సముదాయాన్ని పరిశీలించిన కలెక్టర్ విద్యార్థినులకు అందుతున్న ఆహారం, వసతి, పరిశుభ్రత, భద్రత, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. హాస్టళ్లలో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు నాణ్యతతో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఎదుగుదల, పోషకాహార పంపిణీని పరిశీలించిన కలెక్టర్ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం,గుడ్లు,పాలు తదితర ఆహారాన్ని సకాలంలో అందించాలని సూచించారు.ప్రతి చిన్నారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి పనితీరును మెరుగుపరచాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసి సాధ్యమైనంత ఎక్కువ వైద్య సేవలను స్థానికంగానే అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.అనంతరం పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలోని జడ్పి.హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాలను



ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలు ,ఉపాధ్యాయుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరియు విద్యార్థులకు ఉదయం పాఠశాల లో అందిస్తున్న (రాగి జావా) నాణ్యత పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ధర్మారం మండలంలోని పైడి చింతలపల్లి గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వేను పరిశీలించిన కలెక్టర్ రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామసభల ద్వారా రైతులకు రీ సర్వే ప్రయోజనాలను వివరించి ప్రజల పూర్తి సహకారంతో ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.జూలపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఇతర పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు జాప్యం లేకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడం ప్రతి అధికారికి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, మండల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకవైపు ప్రకృతి కన్నెర.. మరోవైపు కరెంట్ కోతలు

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

## మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు



**సదాశివనగర్, జూలై23 (జనంసాక్షి):** ఖరీఫ్ సీజన్‌లో ఒకవైపు వర్షాభావ పరిస్థితులు రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుండగా, మరోవైపు వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మరింత కష్టాల్లోకి నెడుతోందని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వరరావు ఆరోపించారు. గురువారం సదా శివనగర్ మండలంలోని పద్మాజీవాడి చౌరస్తాలో పలువురు రైతులతో కలిసి ఆయన విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వ్యవసాయానికి రోజుకు ఎన్ని గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారో ప్రశ్నించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, గంట గంటకూ కరెంట్ నిలిపివేయడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు కురవకపోవడంతో బోరుబావులపైనే ఆధారపడుతున్న రైతులు కనీసం ఎకరం లేదా అర ఎకరం భూమిలో పంటలు సాగు చేయాలన్నా విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంతో రైతులకు భరోసా కలిగిందని, ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, లేనిపక్షంలో రైతుల తరఫున పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ మాజీ కార్యదర్శి కుంట నర్సారెడ్డి, జిల్లా మైనార్టీ నాయకుడు దస్తగిరి, వజ్జేపల్లి మల్లయ్య, ఐ. రాజయ్య, కోమటి శ్రీను, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కల్పిస్తే కఠిన చర్యలు- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి,జూలై 23(జనంసాక్షి) :** ప్రభుత్వ అధికారులు తమ విధులను నిర్వహించే సమయంలో ఆటంకాలు కల్పించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, బెదిరింపులకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ గంట రమేష్ ప్రభుత్వ అధికారిని విధుల నిర్వహణలో అడ్డుకోవడం, అసభ్యకర, అనుచిత పదజాలంతో దూషించడం, బెదిరింపులకు పాల్పడినట్లు సహాయ కార్యనిర్వహణ ఇంజనీర్, ఎం.బి. ఇంట్రా, పెద్దపల్లి అందజేసిన ఫిర్యాదు మేరకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 37(1)(ఱఱ), 37(1)(ఱఱఱ) ప్రకారం షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదును ప్రాథమికంగా



పరిశీలించగా, అందులో పేర్కొన్న ఆరోపణలు సంబంధిత చట్టంలోని నిబంధనల పరిధిలోకి వస్తున్నట్లు గుర్తించిన నేపథ్యంలో, సంబంధిత సర్పంచ్‌కు కారణం చెప్పాలని కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. షోకాజ్ నోటీసు అందిన తేదీ నుంచి ఏడు రోజులలోపు లిఖితపూర్వక సంజాయిషీని సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా సంజాయిషీ సమర్పించనట్లయితే, అందుబాటులో ఉన్న రికార్డులు, సాక్ష్యాధారాల ఆధారంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం,2018 ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వ అధికారులు చట్టబద్ధమైన విధులను నిర్వర్తిస్తారని,వారి విధుల నిర్వహణకు ఆటంకం కల్పించడం,బెదిరించడం లేదా అనుచితంగా ప్రవర్తించడం చట్టరీత్యా తీవ్రమైన విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు,అధికారులు పరస్పర గౌరవం, సమన్వయంతో ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## అభివృద్ధిని అడ్డుకోవడమే బీజేపీ నైజం: సమావేశంలో బీజేపీ కౌన్సిలర్ల దౌర్జన్యం సిగ్గుచేటు

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మండిపాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (జనం సాక్షి)** మహిళా చైర్‌పర్సన్ అని కూడా చూడకుండా పోడియంపైకి రావడం, ఎజెండా ప్రతులను చించివేయడం బీజేపీ కౌన్సిలర్ల అహంకారానికి, మూర్ఖత్వానికి నిదర్శనం.

కామారెడ్డి పట్టణాభివృద్ధిని గాలికొదిలేసి, సర్వసభ్య సమావేశంలో దౌర్జన్యానికి దిగడమే ధ్యేయంగా బీజేపీ కౌన్సిలర్లు వ్యవహరిస్తున్నారని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సహచర కౌన్సిలర్లతో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడిన సమన్యాయంతో ఎజెండా రూపకల్పన: పట్టణ ప్రగతియే ధ్యేయంగా, పార్టీలకు అతీతంగా కామారెడ్డిలోని 49 వార్డులకు నిధులు కేటాయిస్తూ 35 అంశాలతో ప్రజానుకూల ఎజెండాను రూపొందించాం. భౌతిక దాడులు ? రసాబస: ఎజెండా ప్రారంభం కాకముందే బీజేపీ కౌన్సిలర్లు గాలి మాటలు మాట్లాడుతూ, ఎజెండా ప్రతులను చించివేసి, మైకులను విసిరేస్తూ తీవ్ర హంగామా సృష్టించారు. ఒక మహిళా చైర్‌పర్సన్ అని కూడా



చూడకుండా పోడియం మీదికి వచ్చి దౌర్జన్యం చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. అభివృద్ధికి మోకాలడ్డుతున్న బీజేపీ: 'ప్రజల కోసం పనిచేస్తాం' అని ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు, ప్రతి సమావేశాన్ని కావాలనే రసాబస చేస్తూ అభివృద్ధికి మోకాలడ్డుతున్నారు. సమావేశం జరగకుండా గొడవలు చేయాలనే ఏకైక ఎజెండాతో రావడం విచారకరం. కామారెడ్డి ప్రజల సంక్షేమం కోసం ఎంతటి అడ్డంకులు వచ్చినా కాంగ్రెస్ పాలకవర్గం ముందుకు సాగుతుంది. ఇప్పటికైనా బీజేపీ సభ్యులు తమ మూర్ఖత్వపు మనస్తత్వాన్ని విడనాడి, రాబోయే సమావేశాల్లోనైనా పట్టణాభివృద్ధికి సహకరించాలి.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సషేరు, మహేష్, మోతీలాల్, బబ్లూ, జావేద్, తహసీనున్నిసా, గంగాధర్, వనిత, లలిత, సావిత్రి, లావణ్య, సుల్తానా, సుల్తానా బేగం, అంజాద్, ఫాతిమా, అఖిల, నాగమణి, వాజీద్, రాజమణి, సుల్తానా అన్వర్, సునీత, అలీ బిన్ అబ్దుల్లా, అస్మా తదితరులు పాల్గొనడం జరిగింది.



## బోరుబావి రీఛార్జ్ పిట్ నిర్మాణ పని ప్రారంభం

### వర్షపు నీటిని ఒడిసిపట్టాలి: ఎంపిడిఓ

### అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీడీ

**పెద్ద కొడప్గల్ జూలై 23 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని అంజని గ్రామంలో గురువారం బోరుబావి రీఛార్జ్ పిట్ నిర్మాణ పనులకు ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూగర్భ జలమట్టాలను పెంచడం, నీటి సంరక్షణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జలసిరి కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటి సాగుకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు "ఇంటికో ఇంకుడు గుంత.. ఊరికో ఊటకుంట" అనే నినాదంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసిపట్టుకోవడానికి ఇంకుడు గుంతలు, ప్రతి పంటకు పంట కుంట, ప్రతి ఊరికి ఊట కుంటతో పాటు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం, ప్రతి బోరుకు రీఛార్జ్ పిట్ లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మురికి కాలువల చివరలో కూడా కమిటీ సోక్‌పిట్ కట్టించడంతో నీరు వృధా కాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. తదనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం శిథిలావస్థకు చెరుకుందని, కిటికీలు, తలుపులు పాడైపోయాయని అంగన్వాడి టీచర్ ఎంపీడీవో దృష్టికి తీసుకురాగా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయగౌడ్, సెక్రెటరీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈ సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**పెద్ద కొడప్గల్ జూలై 23 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ను గురువారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యామప్ప పటేల్ విద్యుత్ సమస్యలను ఏఈ శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా వీలైనంత తొందరలో పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ సి కళాశాల వసతి గృహాల ప్రారంభోత్సవం

**పెద్దపల్లి,జూలై 23(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్సీ విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహాన్ని పాత భవనం నుండి రంగంపల్లి కోర్టు సమీపంలోని ప్రైవేట్ భవనానికి మార్చడం జరిగింది. అలాగే, ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంలో ఎస్సీ కళాశాల బాలికల వసతి గృహాన్ని నూతనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీ ఎం. రవీందర్ , పెద్దపల్లి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రావణ్ కుమార్ ,మంథని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి వెంకటస్వామి వసతి గృహ సంక్షేమ అధికారులు సంతోష్ మరియు శైలజ పాల్గొని వసతి గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శ్రీ ఎం. రవీందర్ మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ కళాశాలల్లో చదువుతున్న అర్హులైన ఎస్సీ విద్యార్థులు, విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యలో రాణించాలని పిలుపునిచ్చారు.

# హాసకొత్తూరు గ్రామంలో వనమహోత్సవం

## మొక్కలు నాటిన సర్పంచ్ రేవతి గంగారెడ్డి



**కమ్మర్పల్లి జులై 23 (జనంసాక్షి)** మండలంలోని హాసకొత్తర్ గ్రామంలో గురువారం రోజున వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ నలిమేలా రేవతి గంగారెడ్డి ఆధ్వర్యంలో గౌడ సంఘం భూమిలో ఈత చెట్లు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రెండు మొక్కలను నాటి వాటి సంరక్షణ పూర్తి బాధ్యత తీసుకోవాలని ముఖ్యంగా యువత ఈ కార్యక్రమాన్ని తమ బాధ్యతగా స్వీకరించి నిర్వర్తించాలని సూచించారు. రానున్న భవిష్యత్ తరానికి మంచి వాతావరణాన్ని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్,పంచాయతీ కార్యదర్శి నల్లగంటి నర్సయ్య,జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణశ్రీ, ఉపాధ్యాయుల కృష్ణ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్ గౌడ్,గౌడ సంఘ సభ్యులు మండపల్లి మహేందర్,చిన్న గౌడ్,సునీల్ గౌడ్,కిషన్ గౌడ్,లక్ష్మా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..

## మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: శ్యామప్ప పటేల్

**పెద్ద కొడప్గల్ జూలై 23 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ చౌరస్తా వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామప్ప పటేల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయటంతో ఏఐసీసీ, టీపీసీసీ, డిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తరపున నిరసన తెలుపుతున్నామన్నారు. నీట్ పరీక్ష పేపర్ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పల్లి బఠానీల మారిపోయిందని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, సంజీవ్, పండరి, మొగుల గౌడ్, నారాయణరావు, గణపతి, బస్వరాజ్ దేశాయ్, హైమద్, నాయకులు పాల్గొన్నారు.



# పెద్దమల్లారెడ్డి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 23 (జనం సాక్షి):**

హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలను నాయకులు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా గ్రామ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని షబ్బీర్ అలీ నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దమల్లారెడ్డి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇటిక్యాల బాలరెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్, బుడ్డా సత్తయ్య, నట్ట లింగం, కంటి నర్సింలు, కొండల్ రెడ్డి, పిల్లి సంతోష్, పుట్ట బాలు, బొంది గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షుడిని కలిసి వినతిపత్రం అందజేసిన భీంగల్ మండల కాంగ్రెస్ నేతలు

**భీంగల్ టౌన్,జులై 23 (జనం సాక్షి)**

హైదరాబాద్ నగర గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను భీంగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు,కౌన్సిలర్లు కలిసి మండలం లోని పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న ఎమ్మార్వో కార్యాలయం నిర్మాణం, రహదారులు,మినీ స్టేడియం నిర్మాణం,వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పురోగతి వంటి తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అర్జీని స్వీకరించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ,నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సంభాషించారు. నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరగా మంజూరు చేసి, పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భీంగల్ పరిసర గ్రామ రహదారుల దుస్థితిపై ఆర్ అండ్ బీ అధికారులతో మాట్లాడి, గుంతలను వెంటనే పూడ్చి మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భీంగల్ మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అరిగెల జనార్ధన్, ఉపాధ్యక్షుడు భూక్య రమేష్, దేవేందర్, వసంత్, వసుంధర్, సర్దార్ అజయ్, అశోక్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, భీంగల్ మండల




కౌన్సిలర్లు అంజుమ్, సతీష్, సందీప్, సంగ్యా నాయక్ తో పాటు యూత్నా వింగ్ నాయకులు వాక మహేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




# బేగంపూర్ లో పర్యటించిన డీఎల్పీఓ

## క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలి: డీఎల్పీఓ

**పెద్ద కొడప్గల్ జూలై 23 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండలంలోని బేగంపూర్ గ్రామంలో గురువారం డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్పీఓ) ప్రసాద్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించి వర్షాకాలం, సీజనల్ వ్యాధుల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు కొనసాగించాలని సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టటానికి దోమల మందు పిచికారి చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా గ్రామస్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివాజీ, గ్రామస్తులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం అధ్యక్షుడిగా రఫీ గౌహర్

## ప్రమాణస్వీకారం చేసిన అధ్యక్ష కార్యదర్శి కార్యవర్గం

**ఆర్మూర్,జూలై 23(జనంసాక్షి):**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం అధ్యక్షుడిగా రఫీ గౌహర్, కార్యదర్శిగా అంబాల తిరుపతి,ట్రెజరరీగా సుధీర్ బాబు,కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్మూర్ పట్టణంలోని రెడ్డి సంఘం మామిడిపల్లిలో ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్ బసవేశ్వర రావు, ఇన్స్టాలేషన్ ఆఫీసర్ లు లయన్ ఎస్.ఎస్ శ్యాం కుమార్,ఫస్ట్ విడిజి లయన్ నరసింహ రాజు,సెకండ్ విడిజి పద్మావతి, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్లు లయన్ వీరేశం, లయన్ పెంటయ్య లు హాజరైనారు. ముఖ్య అతిథులచే 2026-27 కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన పదవి బాధ్యతలు చేపట్టిన అదక్షుడు రఫీ గౌహర్ మాట్లాడుతూ విస్తృతంగా సేవ కార్యక్రమాలతో సమర్థవంతంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ముఖ్యులు, వివిధ గ్రామాల లయన్స్, తదితరులు పాల్గొన్నారు.

# సంత ప్రదేశంలో ఎక్కడ చెత్త అక్కడే..

## అంగడి నాటి వ్యర్థాలను తొలగించరా..?

**పెద్ద కొడప్గల్ జూలై 23 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాల సమీపంలో ప్రతి సోమవారం వారాంతపు సంత నిర్వహిస్తారు. సంత ముగిసిన నాటి నుంచి గురువారం వరకు అక్కడి వ్యర్థాలను శుభ్రం చేయకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుంది. వ్యర్థాల నుంచి వస్తున్న వాసనతో పాటు ఈగలు, దోమల బెడదతో విద్యార్థులు అనారోగ్య బారిన పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వ్యర్థాలను తొలగింపజేయాలని కోరుతున్నారు.



# దేగాం సర్పంచ్ ను పరామర్శించిన అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్

**ఆర్మూర్,జూలై 23(జనంసాక్షి):**

ఆర్మూర్ మండలం దేగాం సర్పంచ్ ఇట్టేడి లింగారెడ్డి వాళ్ళ తండ్రి ఇటీవల అనారోగ్యంతో పరమవదించారు. విషయం తెలుసుకున్న అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ మిత్రుడు,క్లాస్ మెట్ ఇట్టేడి లింగారెడ్డి నివాసానికి వెళ్లి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భగవంతుడు దివంగత ఆత్మకు శాంతిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరారు. ఆయన వెంట షేర్ ఒడ్డెన్న లింగారెడ్డి,వజ్ర ఒడ్డెన్న,మణిదీప్,గంగ శీను,సన్నీ తదితరులు పాల్గొన్నారు.



# "జనంసాక్షి" కథనానికి స్పందన

## పట్టపగలు వెలిగిన వీధి దీపాలకు చెక్

## ఏడాదికాలంగా ఉన్న సమస్యకు పరిష్కారం

## బంద్ అయిన లైట్లు..



**సదాశివనగర్, జూలై 23 (జనంసాక్షి):** సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలపై "జనంసాక్షి"లో ప్రచురితమైన కథనానికి స్పందించారు. సంబంధిత సిబ్బంది పరిశీలన నిర్వహించి, పగటి సమయంలో వెలుగుతున్న వీధి దీపాలను నిలిపివేశారు.గ్రామంలో చాలా కాలంగా పగటి వేళల్లోనూ వీధి దీపాలు వెలుగుతుండటంతో విద్యుత్ వృథా అవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను "జనంసాక్షి" వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు వెంటనే చర్యలు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని స్థానికులు పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

# దేశభక్తి కార్మిక సంక్షేమమే భారతీయ మజ్దూర్ సంఘ్ ధ్యేయం

## ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

దేశభక్తి కార్మిక సంక్షేమం సామాజిక బాధ్యతలను కేంద్ర బిందువుగా చేసుకొని భారతీయ మజ్దూర్ సంఘ్ ను ప్రారంభించారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. భారతీయ మజ్దూర్ సాంగ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నగరంలోని నిజామాబాద్ 2 డిపోలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లోకమాన్య బాల గంగాధర్ తిలక్ జయంతి రోజున దత్తో పంత్ తెంగడి బీఎంఎస్ ను స్థాపించారని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, ఉపాధి అవకాశాల విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. రాజకీయ ప్రయోజనాల కంటే కార్మికుల హక్కులు, దేశ ప్రయోజనాలు ముఖ్యమనే సిద్ధాంతంతో పనిచేస్తుందన్నారు. దేశంలో సభ్యత్వం పరంగా అతిపెద్ద కార్మిక సంఘాల్లో ఒకటిగా గుర్తింపు పొందడం సంతోషకరమన్నారు. ప్రధానంగా " వికసిత్



భారత్" నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమని శ్రమకు గౌరవం ఇవ్వడం భారతీయ సంస్కృతిలో భాగమన్నారు. దేశానికి రైతు అన్నం పెడితే కార్మికుడు దేశాన్ని నిర్మిస్తాడని కొనియాడారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో కార్మికులను సంఘటితం చేస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు శ్రావణ్, మఠం పవన్, జ్యోతి మురళి, బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సాయరెడ్డి, శ్రీనివాస్ చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వామి కుమార్, ఆర్టీసీ కార్మిక సంఘం ప్రతినిధులు కే.బీ.సింగ్, సరోజ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# జగిర్యాల్ గ్రామంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ విజయవవంతం

## ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం 100% పూర్తి

**భీంగల్ రూరల్,జులై 23(జనం సాక్షి)**

బీ.యల్.ఓ, అన్ని పార్టీల ఇంచార్జ్, నూతన వీడిసి సభ్యులను సన్మానించిన గ్రామ సర్పంచ్ గడాల ప్రసాద్. భీంగల్ మండలంలోని జాగిర్యాల్ గ్రామంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(రాఎఫీ) కార్యక్రమం వంద శాతం పూర్తి అయిన సందర్బంగా గ్రామ సచివాలయంలో సర్పంచ్ గడాల ప్రసాద్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వీడీసీ సభ్యులు,అన్ని పార్టీల ఇంచార్జిలు,బీ.యల్.ఓ లు పాల్గొన్నారు.ఈ సందర్బంగా సర్పంచ్ గడాల ప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్(రాఎఫీ) కార్యక్రమం పూర్తి అయినందుకు సహకరించిన గ్రామ




ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,నూతనంగా ఎన్నికైన వీడీసీ సభ్యులను,అన్ని పార్టీల ఇంచార్జిలను,బీ.యల్.ఓ లను సన్మానించారు.

# వరదలతో దెబ్బతిన్న లింగంపల్లి ఖుర్ద్ హై లెవల్ బ్రిడ్జికి పునర్జన్మ

## ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో రూ.4 కోట్ల నిధులు మంజూరు - పునర్నిర్మాణ పనులకు శ్రీకారం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 23 (జనం సాక్షి)**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపల్లి ఖుర్ద్ హై లెవల్ బ్రిడ్జి గత ఏడాది కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. దీంతో స్థానిక ప్రజలు, రైతులు, విద్యార్థులు మరియు వాహనదారులు రాకపోకల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి నిరంతర కృషి ఫలితంగా, లింగంపల్లి ఖుర్ద్ హై లెవల్ బ్రిడ్జి పునర్నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.4 కోట్ల నిధులను మంజూరు చేసింది.మంజూరైన రూ.4 కోట్ల నిధులతో బ్రిడ్జి పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణాన్ని నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.ఈ బ్రిడ్జి



పూర్తయిన అనంతరం లింగంపల్లి ఖుర్ద్ పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యార్థుల ప్రయాణం మరియు అత్యవసర సేవలకు ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అధికార ప్రతినిధులు , నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థుల ఉద్యమానికి మద్దతుగా సిరికొండలో మానవహారం

## మోడీ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డిమాండ్

**సిరికొండ, జూలై 23 (జనం సాక్షి):**

ఢిల్లీలో ఆందోళన చేస్తున్న యువత, విద్యార్థులకు మద్దతుగా సిరికొండ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో గురువారం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సిరికొండ?ధర్పల్లి సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శన, మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి, జిల్లా నాయకులు ఆర్. రమేష్ మాట్లాడుతూ, విద్యా వ్యవస్థలో సంస్కరణలు, నీట్ పరీక్షల లీకేజీలపై చర్యలు తీసుకోవాలని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద యువత, విద్యార్థులు 23 రోజులుగా ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. నీట్ పరీక్షల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా యువత, విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, బి. కిషోర్, ఎం. సాయిరెడ్డి, మండల నాయకులు ఎస్. కిషోర్, జే. రాజు, ఎం. పండరి, ఎన్. చిన్న రాజన్న, గ్యామ గంగారాంతో పాటు విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.



# స్వీయ ఆరోగ్య అవగాహనే సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ: బి. సుధాకర్

**సిరికొండ, జూలై 24 (జనం సాక్షి):**

అంతర్జాతీయ స్వీయ సంరక్షణ దినోత్సవం సందర్భంగా 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ స్వీయ ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసింది. ప్రతి వ్యక్తి వైద్యులు, ఆసుపత్రులపై మాత్రమే ఆధారపడకుండా తన ఆరోగ్యాన్ని తానే కాపాడుకునే అలవాట్లు పెంపొందించుకోవాలని రాష్ట్ర 108 అంబులెన్స్ సేవల కార్యనిర్వహణ అధికారి బి. సుధాకర్ సూచించారు.

108 ఈఎంఆర్ఐ నివేదిక ప్రకారం, 2026 జనవరి నుంచి జూన్ వరకు తెలంగాణలో 17,940 ఛాతీ నొప్పి కేసులు, 5,025 పక్షవాతం (బ్రెయిన్ స్ట్రోక్) అత్యవసర కేసులు నమోదయ్యాయని తెలిపారు. యువతలో కూడా గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో రక్తపోటు, పరగడుపు రక్తంలో చక్కెర, కొవ్వు స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు.

ప్రతి భోజనంలో ఒక పండు, ఒక కూరగాయ తీసుకోవడం, రోజూ 30 నిమిషాలు నడవడం, పొగాకు, మద్యానికి దూరంగా ఉండడం, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తపోటు పరీక్ష చేయించుకోవడం, నిద్రకు ముందు 10 నిమిషాలు ధ్యానం చేయడం




వంటి స్వీయ సంరక్షణ అలవాట్లు పాటించాలని తెలిపారు.పోషకాహారం, తగిన నిద్ర, వ్యాయామం, యోగా, ధ్యానం, కుటుంబ సభ్యులతో సమయం గడపడం, మొబైల్ ఫోన్, సామాజిక మాధ్యమాలకు కొంత సమయం దూరంగా ఉండడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 108 అంబులెన్స్ సేవలకు ఫోన్ చేసి ప్రాణరక్షక సేవలను వినియోగించుకోవడం కూడా స్వీయ సంరక్షణలో ముఖ్యమైన భాగమని రాష్ట్ర 108 అంబులెన్స్ సేవల కార్యనిర్వహణ అధికారి బి. సుధాకర్ తెలిపారు.

# దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం

## బి.ఎం.ఎస్.ఆర్.యు. రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్



**కరీంనగర్ బ్యూరో, జూలై 23 (జనంసాక్షి) :** కార్మిక శక్తియే నిజమైన జాతీయ శక్తి అని, కార్మికులంతా అంకితభావంతో, దేశభక్తితో విధులను నిర్వర్తించాలని భారతీయ వైద్య విక్రయ ప్రతినిధుల యూనియన్ (బి.ఎం.ఎస్.ఆర్.యు.) రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ పిలుపునిచ్చారు. బి.ఎం.ఎస్. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ నగర్ కూడలిలో బి.ఎం.ఎస్.ఆర్.యు. ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పప్పుల సురేష్ జెండా ఆవిష్కరించి, యూనియన్ సిద్ధాంతాలను కార్యకర్తలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశాభివృద్ధిలో కార్మిక వర్గం పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఏ రంగానికి చెందిన కార్మికులైనా దేశభక్తితో పనిచేస్తేనే ఆ అభివృద్ధి ఫలాలు సమాజానికి అందుతాయన్నారు."దేశం బాగుంటే పరిశ్రమ బాగుంటుంది, పరిశ్రమ బాగుంటే కార్మికుడు బాగుంటాడు" అనే చక్రంలా ఈ వ్యవస్థ సాగుతుందని, అప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని వివరించారు. రాజకీయాలకు అతీతంగా, ప్రత్యేక సిద్ధాంతాలతో పనిచేస్తున్న భారతీయ కార్మిక సంఘం (బి.ఎం.ఎస్.) ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా అవతరించిందని, ఇటువంటి గొప్ప సంఘంలో కార్యకర్తలుగా కొనసాగడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎం.ఎస్. జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, బి.ఎం.ఎస్.ఆర్.యు. జిల్లా నాయకులు ఆముదుర్తి రవి, క్యాతం శ్రీనివాస్, నల్ల నవీన్, గోవిందుల సతీష్, మాదాసు విక్రమ్, వెంకటరమణ, సుల్తాన్, నక్క అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే వాడుకలోకి తీసుకురావాలి: జడ్పీ సీఈఓ చందర్ నాయక్



**పెద్ద కొడప్గల్ జూలై 23 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రం లోని ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా సుమారు 5 లక్షల రూపాయలతో నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల సముదాయాన్ని గురువారం జడ్పీ సీఈవో చందర్ నాయక్ పరిశీలించారు. పెండింగ్ పనులను స్థానిక అధికారుల ద్వారా తెలుసుకుని, త్వరగా పూర్తిచేసి వాడుకలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అభినవ్ చందర్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, ఏపీవో సుదర్శన్, నాయకులు బస్వరాజ్ దేశాయ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# నీట్ ఘటనపై నిరసన.. సదాశివనగర్‌లో ప్రధాని దిష్టిబొమ్మ దహనం



**సదాశివనగర్, జూలై23 (జనంసాక్షి):** సదాశివనగర్ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా శాంతియుత ఆందోళన నిర్వహించి, అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పట్ల వ్యవహరించిన తీరును ఖండించారు.టీపీసీసీ పిలుపు మేరకు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ సూచనలతో ఈ నిరసన చేపట్టినట్లు తెలిపారు. "మోదీ హటావో ? దేశ్ బచావో" అంటూ నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, ప్రజా సమస్యలపై తమ ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంగ్య నాయక్, మాజీ సేవాదళ్ అధ్యక్షుడు లింగ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య, మాజీ వైస్ ఎంపీపీ గాదరి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ గంగాధర్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సురేందర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, గ్రామ అధ్యక్షుడు జగ్గ బాలరాజ్, ఉపసర్పంచ్ ప్రవీణ్, మండల నాయకులు కోమటి శ్రీను, కోతిలింబా రెడ్డి, వంగిటి దశరథ్ రెడ్డి, శివారెడ్డి, చిందం రాజయ్య, దేవేందర్, జంగం ప్రభు స్వామి, డాక్టర్ గణేష్, కొమ్ము సాయిలు, ఆస రాజు, చిన్నమని రాజయ్య, పెసర సాయిలు, ఫయాజ్, కోతి దేవరెడ్డి, జనగామ రాజు, పోలెబోయిన నరేష్, వంగిటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా జేబీఆర్ సేవలు ప్రశంసనీయం



**సదాశివనగర్, జూలై23 (జనంసాక్షి):** సీపీఎస్ ఉపాధ్యాయుడు ఎవరైనా దురదృష్టవశాత్తు మరణిస్తే, వారి కుటుంబానికి అత్యవసర సమయంలో రూ.5,000 ఆర్థిక సహాయం అందిస్తూ మనోధైర్యం, భరోసా కల్పిస్తున్న ఖమీజ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుకంటి బాపురెడ్డి (జేబీఆర్) సేవలను అఖూఇజ రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ ప్రశంసించారు.కామారెడ్డిలో నిర్వహించిన జనజాగరణ యాత్ర సందర్భంగా జేబీఆర్‌ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న సీపీఎస్ ఉపాధ్యాయ కుటుంబాలకు జేబీఆర్ అందిస్తున్న సహాయం మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. ఆ కుటుంబాలు ఈ సహాయాన్ని ఎప్పటికీ మరువలేవని అన్నారు. ప్రభుత్వం చేయలేని విధంగా స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.సన్మానానికి స్పందించిన జేబీఆర్ మాట్లాడుతూ, పెన్షన్ ప్రతి ఉద్యోగి హక్కు అని, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సీపీఎస్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖూఇజ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంట ఎల్లారెడ్డి, వడ్ల సురేశ్, కృష్ణాకర్ రావు, చంద్రశేఖర్, ఖమీజ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, ఖమీజ నాయకులు బిల్యా బాలకిషన్, ఎస్. శ్రీనివాస్, శ్రీలింగం, ఒటా నాయకులు సాయిరెడ్డి, దేవేందర్‌తో పాటు పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈరోజు హైదరాబాదులోని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన గజ్య నాయక్ తాండ (మాచారెడ్డి చే రోడ్ ) వార్డ్ మెంబర్లు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 23 (జనంసాక్షి)** వార్డ్ సభ్యులు పలు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారికి వివరించగ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా అధికారులకు చెప్పటం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సురేష్ గారు, వార్డ్ సభ్యులు కిషన్, ఏజాజ్, బాబా ఖాన్, నరేష్, రామ, లావణ్య, రమేష్, నాయకులు బన్నీ, శ్రీధర్, అలీ ఖాన్ తతిదారులు పాల్గొన్నారు.

# దొరికినంత దోచుకుంటున్న వ్యాపారస్తులు

- అనధికార వసూళ్ళు.. అడ్డగోలు దోపిడీ..
- పొగాకు ఉత్పత్తుల ధరలు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం..
- ఇంకా అమల్లోకి రాని కొత్త ధరలు...
- ముందుగానే అనధికారికంగా ధరలు పెంచేసిన వ్యాపారులు..







**జూలై 23 జనం సాక్షి/గాంధారి:** పొగాకు ఉత్పత్తుల్లో ప్రధానమైన వాటిలో సిగరెట్ ప్రతిరోజు లక్షల్లో క్రయవిక్రయాలు జరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం ఆమోదం వస్తుందని ముందస్తు వ్యూహంతోనే అధికారికంగా అమల్లోకి రాకుండా రేట్లు పెంచేసి ఇప్పటినుండే డబ్బులు వసూలు చేసుకుంటూ అడ్డగోలు దోపిడీకి వ్యాపారులు తెర లేపారు.. అయితే కేంద్ర ప్రభుత్వం పొగాకు వాడకాన్ని తగ్గించాలని ఉద్దేశంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం పొగాకు వాడకాన్ని తగ్గించాలని ఉద్దేశంతో భారీగా ధరలు పెంచడం జరుగుతుందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తెలిపిన విషయం విధితమే... అయితే కొత్త ధరలు ఫిబ్రవరి నుండి అమల్లోకి వస్తాయని అందరూ అనుకుంటున్న తరుణంలో వ్యాపారస్తులు ఉన్న పాత స్టాక్ ను కొత్త ధరలోకి అమలులోకి తెచ్చి ఆదారులకే విక్రయిస్తూ సామాన్యులను అడ్డగోలుగా దోచుకుంటూ వారి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు.

**అనధికారికంగానే ధరలు పెంచేసిన వ్యాపారులు..**

అనధికారంగా ప్రభుత్వం అమలు చేయబోతున్న రేట్లను ఇప్పటినుండే మార్కెట్లోకి అమల్లోకి తెచ్చారు. అంతేకాకుండా వ్యాపారస్తుల వారిది వద్ద ఉన్న పాత స్టాకును కొత్తదరలకు అమ్మడం జరుగుతుంది. ఇంతకుముందు చిన్న గోల్డ్ ఫ్లాక్ ధర 86 రూపాయలు ఉండగా ఇప్పుడు 98 రూపాయలకు విక్రయిస్తున్నారు. పెద్దగుడ్ల 165 ప్యాకెట్ ఉండగా 150 రూపాయలకు విక్రయిస్తున్నారు. కనెక్ట్ 260 రూపాయలు ఉండగా ఇప్పుడు 290 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఎడిషన్ 110 రూపాయలు ఉండగా 130 రూపాయలకు విక్రయిస్తున్నారు. అమెరికన్ 110 రూపాయలు ఉండగా 130 రూపాయలకు విక్రయిస్తున్నారు.

**ఒక్కరోజులోనే లక్షల్లో లాభాలను చవిచూస్తున్న వ్యాపారస్తులు..**

పొగాకు సంబంధిత ఉత్పత్తుల్లో అతి ముఖ్యమైనది సగటున ప్రతి మనిషికి సిగరెట్ అలవాటు ఉన్నవారు తమ తమ బ్రాండ్లను తాగేసి ఒక్కరోజులోనే దాదాపు జిల్లా మొత్తం మీదుగా లక్షల్లో లాభం చేకూర్చుకుంటున్నారు. అయితే సిగరెట్ ప్రియులు అధికారికంగా ప్రభుత్వం అనుమతి రాకున్నా వ్యాపారస్తులు కొత్త ధరలతో వినియోగదారునికి అమ్ముతున్నారు. అయితే వినియోగదారుడు కూడా ఎలాగూ అమల్లోకి వస్తాయా రావా అనేది తెలియక ముందే ఇలా పెంచేసి అమ్మడం ఎంతవరకు సమంజసం అని సిగరెట్ ప్రియులు భావిస్తున్నారు.



# రోడ్డు విస్తరణలో ఇల్లు పోతుందనే దిగులుతో గుండెపోటుతో నిరుపేద మహిళ మృతి

○ బాధితులకు ధైర్యం చెప్పడంలో విఫలమైన ప్రభుత్వం..

○ ఇంటిస్థలంతోపాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని గ్రామస్తుల డిమాండ్..





**చిగురుమామిడి జులై 23(జనంసాక్షి):**
నాలుగు వరుసల రహదారి నిర్మాణం ఒక పేద కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది.రోడ్డు విస్తరణలో భాగంగా తాను ప్రాణంగా చూసుకుంటున్న ఇల్లు కూలిపోతుందనే తీవ్ర మనస్తాపంతో,గుండెపోటుకు గురై ఓ పేద మహిళ మృతి చెందిన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో శుక్రవారం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.గ్రామానికి చెందిన బుర్ర మధురవ్వ(55) అనే మహిళ కూరగాయలు విక్రయిస్తూ తన కుటుంబాన్ని పోషిస్తుంది.ఇటీవల ప్రభుత్వం కొత్తపల్లి నుండి హుస్నాబాద్ కు చేపట్టిన నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో భాగంగా ఫస్ట్ పేజ్ లో హుస్నాబాద్ నుండి సుందరగిరి వరకు రహదారి నిర్మాణం పనుల్లో భాగంగా స్పెషల్ ఆఫీసర్ల సమయంలో గ్రామ సభలో తీర్మానం చేశారు.రోడ్డు మధ్యలో నుండి 40ఫీట్లు రెండు సైడ్ల తీయడంతో మృతురాలు నివసిస్తున్న ఇల్లు పూర్తిగా పోతుందని అధికారులు గుర్తించి,అధికారులు నోటీసులు జారీ చేశారు.ఉన్న ఒక్కగానొక్క ఆసరా,నిలబడటానికి నీడ కరువవుతుందనే భయం మధురవ్వను రోజురోజుకూ కుంగిపోయేలా చేసింది.ఎలాంటి ఆస్తిపాస్తులు లేని నిరుపేద కుటుంబం కావడంతో ప్రత్యామ్నాయం చూపించే నాధుడు లేక,ఇల్లు పోతే తనతోపాటు తన కుమారులు రోడ్డున పడతామనే తీవ్ర దిగులుతో ఆమెకు గుండెపోటు వచ్చి అక్కడికక్కడే ప్రాణాలు విడిచిందని భర్త రాజయ్య, కుమారుడు వెంకన్న రోధిస్తూ తెలిపారు.మృతురాలికి భర్త రాజయ్య, ఇద్దరు కుమారులు వెంకన్న, శ్రీనివాస్,కూతురు మంజుల ఉన్నారు.రహదారి విస్తరణ వల్ల సర్వస్వం కోల్పోతున్న బాధితులకు కనీసం ఆదుకుంటామనే భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం,సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు మండిపడుతున్నారు. రోడ్ల విస్తరణ పేరుతో పేదల పొట్ట కొడుతున్నారే తప్ప,వారికి ప్రత్యామ్నాయ వసతులు కల్పించి ధైర్యం చెప్పలేకపోతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.మధురవ్వ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని స్పష్టం చేస్తూ సుందరగిరి గ్రామస్తులు ఉమ్మడిగా డిమాండ్ చేస్తున్నారు.మృతి చెందిన బాధిత కుటుంబానికి తక్షణమే 50లక్షల ఎక్స్‌గ్రేషియా (పరిహారం) అందజేయాలని చేస్తు కుటుంబానికి ప్రభుత్వం తరపున ఉచిత ఇంటి స్థలాన్ని కేటాయించి ఆ స్థలంలో ప్రభుత్వ ఖర్చులతోనే డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు.అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే ఆందోళన తీవ్రం చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.మృతి చెందిన విషయం తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,సర్పంచ్ జంగ శిరీష రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మాజీమండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

# పది రోజుల మృత్యు తో పోరాటం ముగిసింది.. గుండ్లపల్లిలో విషాదఛాయలు..!

○ఎమ్మెల్యే పిఏ వేధింపులు,అక్రమ కేసులే బలి తీసుకున్నాయా..

○పోలీసుల అత్యుత్సాహమో..నాయకుల అహంకారమో.. నిండు ప్రాణం బలి..!





**తిమ్మాపూర్ జులై 23,(జనంసాక్షి )**
అధికార బలం ముందు ఆత్మగౌరవం ఓడిపోయింది.నాయకుల అహంకారం,పోలీసుల ఏకపక్ష వైఖరి ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి.
కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు,మాజీ సర్పంచ్ భర్త రాజేందర్ రెడ్డి ఆస్పత్రిలో పది రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరికి ఊపిరి వదిలారు.ఈ విషాద వార్తతో గుండ్లపల్లితో పాటు నియోజకవర్గంలో తీవ్ర ఉద్రిక్తత,శోకసంద్రం అలుముకున్నాయి.
అసలేం జరిగింది..
ఈ నెల 14న ఎల్ఎమ్‌డి (ఒఓఆ) లోని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంప్ కార్యాలయం ముందు రాజేందర్ రెడ్డి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.సొంత పార్టీకే చెందిన రాజేందర్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ (అట్రాసిటీ) కేసు నమోదు కావడమే దీనికి ప్రధాన కారణం.
ఎమ్మెల్యే ఖం వేధింపులు..
ఎమ్మెల్యే కవ్వంపల్లి వద్ద పీఏగా వ్యవహరిస్తున్న వ్యక్తి వేధింపులు,రాజకీయ కక్షలే తనపై అక్రమ కేసు పెట్టడానికి కారణమని రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు..
పొమ్మనలేక పొగ బెట్టారా..
సొంత పార్టీ నాయకుడినే తొక్కేసేందుకు ఎమ్మెల్యే పిఏ”ఆ నలుగురి తో కలిసి వ్యూహాత్మకంగా వ్యవహరించారనే ప్రచారం జోరుగా సాగుతోంది.
అనుమానాలు..సమాధానం లేని ప్రశ్నలు..?విచారణ లేకుండానే అట్రాసిటీ కేసా..?
కనీస విచారణ చేయకుండా,ఫిర్యాదు దారుడి అర్హతలను పరిశీలించకుండా పోలీసులు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు ఎలా నమోదు చేశారు. పోలీసుల అత్యుత్సాహం వెనుక ఉన్న ఒత్తిళ్లు ఎవరివి.
ఆరోపణల వెనుక మర్మమేంటి
రాజేందర్ రెడ్డి ఆత్మహత్యాయత్నం చేసిన మరుసటి రోజే ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఒక సోషల్ మీడియా ఛానెల్ వేదికగా ఆయనపై తీవ్ర ఆరోపణలు చేయడం వెనుక ఉద్దేశం ఏంటి? తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నమా..
అధికార బలంతో ఏమైనా చేయొచ్చా.
పగలు,ప్రతీకారాలతో రాజకీయాలు చేస్తూ సొంత పార్టీ కష్టకాలంలో నిలబడ్డ నాయకుడిని బలితీసుకోవడం ఏ రకమైన రాజకీయం..
రాజీవ్ రహదారిపై రగిలిన ఆగ్రహం..లాఠీఛార్జ్..
రాజేందర్ రెడ్డి మృతి వార్త తెలియగానే గుండ్లపల్లిలో శోకసంద్రం అలుముకుంది. న్యాయం జరగాలంటూ కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్థులు రాజీవ్ రహదారిపై తీవ్ర నిరసన,ధర్నా చేపట్టారు.బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి,ధర్నా చేస్తున్న వారిపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం గమనార్హం.
అసలు దోషులపై చర్యలు ఉంటాయా..
అధికారం ఉందనే అహంకారంతో ఒక ప్రాణాన్ని బలితీసుకున్న వారిపై,కనీస ప్రాథమిక విచారణ లేకుండా కేసు నమోదు చేసిన సంబంధిత పోలీసు అధికారులపై ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.నిష్పక్షపాతంగా విచారణ జరిపి రాజేందర్ రెడ్డి కుటుంబానికి పూర్తి న్యాయం చేయాలని,ఆత్మహత్యకు ప్రేరేపించిన వారిని కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులతో పాటు ప్రజా సంఘాలు,స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





# బ్యాంకు మేనేజర్ ను సన్మానించిన చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి

**ముస్తాబాద్ జులై 23 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రములో కే డీ సి సి బి బ్యాంకు కు బదిలీ పైనా వచ్చిన మేనేజర్ ఎం శ్రీనివాస్ రెడ్డి ని , ఫీల్డ్ ఆఫీసర్ గంగాధర్ రెడ్డి ని, ముస్తాబాద్ సహకార సంఘ అధ్యక్షులు అన్నం రాజేందర్ రెడ్డి , పాలకవర్గం సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో సహకార సంఘ ఉపా అధ్యక్షులు నిమ్మల రవి, డైరెక్టర్ లు మట్ట వెంకట రమణ రెడ్డి, కొండం వేణు గోపాల్ రెడ్డి, పెంజర్ల బాలేల్లం, గాడిచేర్ల రామచంద్రం, ఏళ్ళ గిరిధర్ రెడ్డి, భూమయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రామంచలో 38ట్రాక్టర్ల ఇసుక వేలం..

## రూ.62900కు కైవసం చేసుకున్న ఇద్దరు వ్యక్తులు..



**చిగురుమామిడి జులై 23(జనంసాక్షి):**
మండలంలోని రామచ గ్రామంలో ఇటీవల పోలీసులు పట్టుకొని సీజ్ చేసిన 38ట్రాక్టర్ల ట్రిప్పుల ఇసుక దంపులకు శుక్రవారం చిగురుమామిడి ఆర్ఐ రజనీకాంత్ రెడ్డి,స్థానిక సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి,ఉపసర్పంచ్ గీట్ల తిరుపతిరెడ్డి సమక్షంలో గ్రామ పంచాయతీలో శుక్రవారం వేలంను నిర్వహించారు.ఈ వేలంలో 20ట్రిపుల ఇసుకను 33వేల ఒక వందకు హుస్నాబాద్ కు చెందిన ఎర్రవెల్లి విజయ్ శ్రీధర్ కైవసం చేసుకున్నారు. మరో 18ట్రిప్పుల ఇసుకను అదే గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ తిరుపతి రెడ్డి 29800లకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ ఐ మాట్లాడుతూ నుండి అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే పెట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సభ్యుడు కొక్కిస సతీష్,తదితరులు ఉన్నారు.

# నవాబుపేట నుండి మోడల్ స్కూల్ కు ఆర్టీసీ బస్సు ప్రారంభం

## విద్యార్థుల తరపున మంత్రికి ధన్యవాదాలు తెలిపిన సర్పంచ్ గూళ్ల రజిత రాజు..

**చిగురుమామిడి జులై 23(జనంసాక్షి):**
మండలంలోని నవాబుపేట గ్రామం నుండి ముల్కనూర్ మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు ప్రతిరోజూ రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని సర్పంచ్ గూళ్ల రజిత రాజు రాష్ట్ర రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత డిపో మేనేజర్ తో మాట్లాడి తమ గ్రామం నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు.విద్యార్థుల సమస్యను త్వరగా పరిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు నవాబుపేట గ్రామ ప్రజల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుళ్ల రజిత రాజు,పార్టీ సీనియర్ నాయకులు మడ శ్రీనివాస్,నారాయణపురం మల్లేశం,పొలవేని సంపత్,పిల్లి స్వామి,దుర్గం వెంకటేశం,మండల నాయకులు బోయిని వంశీకృష్ణ,గుళ్ల శ్రావణ్,గ్రామ ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నేతల అరెస్టుల పై వెల్లువెత్తిన నిరసనలు

**మానకొండూరు, జూలై 23 (జనంసాక్షి ) :** ఢిల్లీ లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్, ప్రియాంక గాంధీల, అరెస్టులనుఖండిస్తూ గురువారం మానకొండూర్ నియోజకవర్గంలోని శాంతియుతంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లె మీద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నీట్ పరీక్ష నిర్వహణలో వైఫల్యాలకు కేంద్రం బాధ్యత వహించాలని, సంబంధిత శాఖ మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అంతే కాకుండా బీజేపీ హఠావో దేశ్ కో బచావో, బీజేపీ డౌన్, డౌన్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ నిరసన ప్రదర్శనలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల సర్పంచుల



ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, సింగిల్ విండో చైర్మన్ నాగిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు రెమిడి శ్రీనివాస్ రెడ్డి, తోట శ్రీనివాస్, గొల్లెన కొమురయ్య, మడుపు ప్రేమ్ కుమార్, ఎండి ఇర్ఫాన్, కొండ్ర సురేష్, కనకం అశోక్, రెవెల్లి రాజమల్లయ్య, బుర్ర శ్రీకాంత్, ఎర్ల శ్రీధర్, బొలబత్తుల ఆంజ నేయులు, కానిగంటి రమేష్, బుర్ర చంద్రాకర్, పంజాల వెంకటేశం, కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు కటకం తిరుపతి, మాతంగి అనిల్, రాపోలు నవీన్, సర్పంచులు, కార్నె చంద్రయ్య, గోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, రవీందర్, సతీష్ రెడ్డి, ఆంజనేయులు, చంద్రశేఖర్, రాజయ్య, జిల్లా ఆంజనేయులు, పార్టీ నాయకులు నరసింహారెడ్డి, రాజయ్య, సంపత్ రెడ్డి తిరుపతి గౌడ్, మల్లేష్ గౌడ్ తోపాటు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాడీలో కమ్యూనిటీ సోప్ పిట్స్, రీఛార్జ్ పిట్స్ లను ప్రారంభించిన బోధన్ డివిజనల్ పంచాయతీ నాగరాజు

**బోధన్, జూలై 23 ( జనంసాక్షి ) :** సాలూర మండలం జాడి జమాల్పూర్ గ్రామపంచాయతీలో గురువారం కమ్యూనిటీ సోప్ పిట్స్, రీఛార్జ్ పిట్స్ లను బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ అందుతున్న సేవలు, సౌకర్యాలు మరియు పిల్లల సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్యం, భూగర్భ జలాల సంరక్షణ, విద్య, బాలల సంక్షేమం మరియు పరిశుభ్రమైన గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోగినేని జ్యోతి నరసయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఎంపీడీవో నర్సయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపసర్పంచ్ యాపారు శ్రావణ్, టీపీ ప్రీతి, గ్రామ పెద్దలు గోగినేని రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నిరసన

**జనంసాక్షి గంగాధర మండలం:** నీట్ అక్రమాలపై ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం హేయమైన చర్య అని నీట్ పేపర్ లీక్ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ ఆధ్వర్యంలో నాయకులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని నిరసన తెలిపారు.గురువారం మధురానగర్ ఎక్స్ రోడ్డు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని రోడ్డు పై కూర్చుని శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి మహేందర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను వినడం మానేసి ప్రశ్నించిన వారిపై దాడులు చేయించి కేసులు పెట్టడమే పనిగా పెట్టుకుందని అన్నారూ ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మరియు కాంగ్రెస్ శ్రేణులను అక్రమ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు.జాతీయ స్థాయిలో నీట్ పరీక్షల పేపర్ లీకేజీలతో కేంద్ర బీజేపీ ప్రభుత్వం లక్షలాది మంది విద్యార్థులు యువత భవిష్యత్తును నాశనం చేసిందని అన్నారు.నీట్ అక్రమాలపై ఢిల్లీలో జంతర్ మంతర్ నుండి ప్రధాన మంత్రి నివాసం వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులపై వారికి మద్దతుగా వెళ్లిన రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. బాధితులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించి, గాయపరిచి అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే ప్రాథమిక హక్కుపై కేంద్రం చేసిన ప్రత్యక్ష దాడి అని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులపై వారికి మద్దతిస్తున్న వారిపై పోలీసులతో లాఠీఛార్జ్ చేయిస్తూ విద్యార్థుల భవిష్యత్తుని నాశనం చేస్తున్న బిజెపి ప్రభుత్వం భూస్థాపితం కాబోతుందని రాబోయే రోజుల్లో ప్రతిపక్ష హోదా కూడా బీజేపీ పార్టీకి రాదని అన్నారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశ భవిష్యత్తు, విద్యా వవస్థ బాగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దుబ్బాసి బుచ్చన్న,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు చిరుత మంగ,తోట సంధ్య, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ముద్దం నగేష్,సర్పంచ్ లు వేముల భాస్కర్,రేండ్ల శ్రీనివాస్, దాసరి శంకరయ్య,బీర్ల ఆనంద్, లింగాల లింగయ్య, బారాజు ప్రభాకర్ రెడ్డి,బాసవేని శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న, ధీకొండ మధు,కోలేపాక మల్లేష్,ఆరే రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## 'టీ.ఎస్.సి.పి.ఎస్.ఈ.యు.రాష్ట్రస్థాయి'జన జాగరణ యాత్ర పోస్టర్‌ను విడుదల చేసిన టీఎన్జీవోల నాయకులు

**కరీంనగర్ బ్యూరో, జిల్లా 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న "సీపీఎస్ జన జాగరణ యాత్ర" పోస్టర్‌ను టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సీపీఎస్ ఉద్యోగులు మధ్య ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌కు టీఎన్జీవోల సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న జన జాగరణ యాత్ర ద్వారా సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను ప్రజలకు, ప్రభుత్వానికి మరింత బలంగా తెలియజేయాలని, ప్రతి సీపీఎస్ ఉద్యోగి ఈ ఉద్యమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, కేంద్ర సంఘం నాయకులు సర్దార్ హర్మేందర్ సింగ్, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు, రాజశేఖర్, కరుణాకర్, నజీర్, శ్రీనివాస్, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సీపీఎస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి పోటీలలో

# సిద్ధార్థ విద్యార్థి ప్రతిభ

**చొప్పదండి, జూలై 23 (జనం సాక్షి):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 18, 19 తేదీల్లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 4వ చెస్ ఛాంపియన్‌షిప్ అండర్-12 విభాగం టోర్నమెంట్ లో చొప్పదండి లోని సిద్ధార్థ పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ఆకుల శౌర్య పాల్గొని విజేతగా నిలిచి ప్రశంసా పత్రము, బంగారు పతకమును పొందాడు.ఈ సందర్భంగా చెస్ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి విజేతగా నిలిచినందుకు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి , ప్రిన్సిపాల్, చెస్ ట్రైనర్ తదితరులు అభినందించారు.






# నిరసనకారులపై లాఠీ-చార్జ్ చేయడం సిగ్గుచేటు

## కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి

**జనంసాక్షి గంగాధర మండలం:** ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువజనులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గంగాధర మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆసంపెల్లి వినయ్ సాగర్× మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీకి పూర్తి నైతిక బాధ్యత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వహించాలని, వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు తమ రాజ్యాంగబద్ధమైన హక్కుగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే వారిపై పోలీసులు దౌర్జన్యంగా లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం సిగ్గుచేటు అని మండిపడ్డారు.పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు బాధ్యత వహించకుండా నిరసనకారులపై దాడులు చేయడం సిగ్గుచేటు అని. వెంటనే నీట్ పేపర్ వల్ల చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి ఒక కోటి రూపాలు ఇవ్వాలని మరియు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అక్షయ్ మరియు మండల కమిటీ సభ్యులు నందు, అభిషేక్, వంశీ, కౌశిక్, సంతోష్, శ్రీమాన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ సాకుగా కాక్రోచ్ ... కాంగ్రేస్ రాజకీయాల పై బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్ రావు ఫైర్



**కరీంనగర్ బ్యూరో, జులై 23 (జనంసాక్షి) :**
డిల్లీలో నీట్ ఎగ్జామ్ సాకుతో కాక్రోచ్ ... కాంగ్రెస్ పార్టీలు హింసాత్మక రాజకీయాలు చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ద్వజమెత్తారు. కరీంనగర్ లో గురువారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కాక్రోచ్... కాంగ్రెస్ పార్టీల తీరు పై ఫైర్ అయ్యారు. బొద్దింకల ముసుగులో సిజేపి ఒక వైపు.... సందెట్లో సడేమియ్యా అన్న చందంగా కాంగ్రెస్ మరో వైపు నీటును సాకుగా చేస్కోని రాజకీయాలు చేయడం దుర్మార్గం అని మండి పడ్డారు. కాక్రోచ్... కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న రాజకీయాన్ని దేశ ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. నీట్ పరిక్షలు మే 3న నిర్వహించి లీకేజీ ఆరోపణల పై మే 12న చర్యలు తీస్కోని 37 రోజుల తర్వాత మళ్లీ పరిక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడించడం జరిగిందని తెలిపారు. దేశంలో 20 లక్షల మంది విద్యార్థిని, విద్యార్థులు నీట్ పరిక్షలు రాసి అందులో 11 లక్షల మంది విద్యార్థులు అర్హులయ్యాలని వెల్లడించారు. ఈ తతంగం అంతా ముగిసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఏ కాలేజీల్లో చేరాలే అని అన్వేషణ చేస్తా ఉంటే దేశ రాజధాని జంతర్ మంతర్ వద్ద బొద్దింకలు, కొంత మంది దేశ విచ్చిన్నకారులు విద్యార్థుల ముసుగులో ఆంధోళనలు చేస్తూ, పార్లమెంట్ సభల పై హింసా, ధాడులకు పాల్పడం దర్మార్గం అని నిప్పులు చెరిగారు. 118 మంది పోలీసుల పై ధాడి చేసి గాయపరచడం శాంతియుత ఆంధోళనా? ప్రజలు గమనించాలన్నారు. విద్యార్థుల ముసుగులో ఉన్న బొద్దింకల చేతుల్లోకి ఆయుధాలు, పెపర్ స్ప్రేలు, రాళ్ళు ఎవిధంగా వచ్చాయని ప్రశ్నించారు. విద్యార్థులు ఆంధోళనలు చేస్తే ముసుగులు ఎందుకు వేస్కోవడం అని ద్వజమెత్తారు.పార్లమెంటు సభల పై, పోలీసుల పై, పోలీస్ వాహానాల పై ధాడులు చేసి హింసాత్మక ఘటనలకు పాల్పడటం చాలా దుర్మార్గం అని మండి పడ్డారు. లోక్ సభలో చర్చలకు సిద్ధం అని ప్రకటించినా, ఘటన జరిగిన మరిసటి రోజే ప్రతి పక్ష హోదా నాయకులు రాహుల్ గాంధీ మద్దతు పలుకుతూ... దేశ ప్రధాన మంత్రి నినాసం వద్దకు చెప్పా పెట్టకుండా ధర్నాచేయడం సిగ్గుచేటు అన్నారు. మా నాయకులు బండి సంజయ్ కుమార్ తెలిపినట్లు రాహుల్ గాంధీ ప్రతి పక్షనాయకులుగా ఉండటం మా బీజేపి పార్టీకి అదృష్టం అని ఎద్దేవ చేశారు. చేసే ఆంధోళనలు సరికాదని పోలీసులు అరెస్టు చేస్తే దాన్ని సాకుగా తీస్కోని రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్న ఎలాంటి హింసాత్మక ఆంధోళనలు చేశారో ప్రజలంతా గమనించారని తెలిపారు. ఆంధోళనలు చేస్తున్న బొద్దింకలకు దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు విదేశీయుల హస్తాలు కలిపి ఆర్థిక సాయం అందించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్న భారత దేశాన్ని అడ్డుకొని దెబ్బతీయాలనే కుట్రతోనే కాక్రోచ్ లు... కాంగ్రేసులు ఆంధోళనలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. 12 సంవత్సరాల ప్రభుత్వంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఒక్క అవినీతి మచ్చ లేకుండా సుపరిపాలన సాగిస్తుంటే, 36 దేశాల నాయకులు వారికి అత్యున్నత పురస్కారాలను ఇచ్చి గౌరవించారని గుర్తు చేశారు. దీన్ని జీర్ణించుకోలేక... రాజకీయంగా వారికి పునాదులు ఉండవని గమనించి ఇలాంటి హింసాత్మక ఘటనలు, ఆంధోళనలు చేపడుతున్నారని ద్వజ మెత్తారు. ఇదే పరిపాలన సాగితే ఎన్డీయేను తట్టుకోలేమనే ఈర్ష, ద్వేషాలతో అరాచర వాధులు విద్యార్థుల ముగుసు వేస్కోని ఆందోళనలు చేస్తూ... రాజ్యమేలే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ లాగా భారతదేశానికి చేస్తామని కాక్రోచ్ లు వాఖ్యలు చేస్తుంటే వారి ఆంధోళనల వేనుక ఉన్న రహస్య ఎజెండా ఏంటో ప్రజలు గమనించాలని పిలుపు నిచ్చారు. ఒక్క విద్యార్థికి నష్టం కలగకుండా విద్య అడ్డు లేకుండ సిబిఐ ఎక్వైరీ సిట్ ఏర్పాటు చేసి 13 మంది దోషులను పట్టుకొని శిక్షలు వేసిన ఏకైక ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం దన్నారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ పార్టీ కార్పొరేటర్లు 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రామ-శివరాం, 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి-ప్రకాష్, 4వ డివిజన్ కార్పొరేటర్ భూపతి రవీందర్, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్, 43వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం లక్ష్మి-మొండయ్య గౌడ్, 57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్మ-శ్రీనివాస్, 38వ డివిజన్ కార్పొరేటర్ దేవసాని సరస్వతి-సత్యనారాయణ, 48వ డివిజన్ కార్పొరేటర్ కర్రె పద్మ-అనిల్, 6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, 66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, ఇతర బిజెపి నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి ఆదర్శం రవీందర్ యాదవ్



**బోధన్, జూలై 23 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణం లోని బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి తాను ఉన్న అంటూ వెన్నంటే ఉండే గాండ్ల రవీందర్ యాదవ్ ప్రతి ఒక్కరికి ఆదర్శమని బోధన్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. బోధన్ టిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ జన్మదిన వేడుక లను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బోధన్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయం అందిస్తున్న రవీందర్ యాదవ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ కుమార్, మాజీ కౌన్సిలర్ తోకల గంగిరెడ్డి, కౌన్సిలర్లు ముషీర్ బాబా, ముబిన్ ఖాన్, అజార్, మున్నా, యువ నాయకులు శంకర్ గౌడ్, నాగుల రవిశంకర్ గౌడ్, పూజారి లింగం, భరత్ యాదవ్, నరేష్ కుమార్, శివ, ప్రసాద్ కిరాణ, బోదు శంకర్, సాగర్, అసిమ్, ఝాకీర్, హారీష్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లో ముగిసిన 72 గంటల సతత ధారాభిషేకం



**బోధన్, జూలై 23 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణంలోని బ్రాహ్మణగల్లిలోని శ్రీ దక్షిణముఖి ఆంజనేయస్వామి దేవాలయంలో వేద పండితుల వేదమంత్రోచ్చారణలతో ప్రారంభమైన 72 గంటల సతత ధారాభిషేకం, అఖండ మహా రుద్రాభిషేక మహోత్సవం గురువారం విశేష పూజలు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగ ముగిసింది . ఇట్టి ముగింపు కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణములో ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల శివనామ స్మరణ, ఆంజనేయ స్వామి నామ స్మరణ, రామనామ స్మరణలతో వేద ఘోషలతో ప్రత్యేక పూజలతో మందిర ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ ఆధ్యాత్మిక మహోత్సవాన్ని గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగాధర రావు పట్వారి, కార్యదర్శి బీర్కూర్ శంకర్, కోశాధికారి శ్రీనివాస్, పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు, బ్రాహ్మణ సేవా సమాజ్ అధ్యక్షులు ప్రవీణ్ మహారాజ్, ఉమానంద్ వైద్య, వినోద్ పట్వారి, 15వ వార్డు కౌన్సిలర్ గుమ్ముల అశోక్ రెడ్డి పాల్గొని రాష్ట్రములో సమృద్ధిగా వర్షాలు కురవాలనే సంకల్పంతో ఈ పూజా కార్యక్రమాన్ని ఈ సతత ధారాభిషేకం ,మహారుద్రాభిషేకాన్ని నిర్వహించడం జరిగిందని వారు వివరించారు. స్వామివారి మహా రుద్రాభిషేకం అనంతరం మంగళ హారతి, ఆశీర్వచనం ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్రములో వర్షాలు సకాలములో పుష్కలముగా కురిసి రైతుల పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలంతా పాడి పంటలతో అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమములో బ్రాహ్మణ సమాజ్ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రతాప్ గుప్త, గుండేటి శంకర్, ఉద్మీర్ సాయిలు, శ్రీనివాస్, రుద్ర సత్యనారాయణ, సంగ్రాం, పోశెట్టి, సున్నం గంగాధర్, చిలుక రాములు, గుమ్ముల సాయరెడ్డి మరియు పట్టణ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## ట్రినిటీ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే హంగామా..

### కళాశాల ఫౌండర్ చైర్మన్, పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, 23 (జనంసాక్షి) :**
ట్రినిటీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఫ్రెషర్స్ డే స్వాగతం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి 2026-2028 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ లో నూతనంగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు, కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో అమ్మాయిలకు, అబ్బాయిలకు వేరు వేరు గార్డెన్లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫౌండర్ చైర్మన్, పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రారంభించారు. ఇట్టి వేడుకలకు విశిష్ట అతిధి జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ ట్రినిటీ పూర్వ విద్యార్థిని కుమారి కన్నం హరిణి, మరో ఇద్దరు గ్రూప్స్ సాధించిన విద్యార్థులు బింగి కీర్తన, సందవేణి ప్రియాంక ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరు కావడం జరిగింది. వేడుకలను ఉద్దేశించి కళాశాల ఫౌండర్ చైర్మన్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... నాణ్యమైన ఉన్నతమైన విద్యను అందించడానికి మారు మూల పప్రాంతమైన పెద్దపల్లిలో 1984వ సంవత్సరంలో 70 మంది విద్యార్థులతో ఈ ట్రినిటీ ప్రస్థానం ప్రారంభమైందని తెలిపారు. అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఎస్ ఎస్ సి తర్వాత ఇంటర్ విద్య కొరకు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గుంటూరు, నెల్లూరు విజయవాడ, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లేవారు అలా వెళ్ళినప్పుడు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు చాలా ఇబ్బందులు కలిగేవి వాటిని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ లోనే 1998లో 300 మంది విద్యార్థులతో కళాశాలను ఏర్పాటు చేయడం జరిగింది. తర్వాత కరీంనగర్లో ఇంటర్మీడియట్ రంగం లో వినూత్న మార్పులు తీసుకువచ్చి కరీంనగర్ జిల్లా పేరు ఆంధ్ర ప్రదేశ్ మొత్తం మారుమోగేలే చేశారు.కార్యక్రమంలో జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ కుమారి కన్నం హరిణి మాట్లాడుతూ... ఇంటర్ విద్య పోటీ పరీక్షలకు ట్రినిటీ కాలేజీ ఒక చక్కటి వేదిక గా విద్యార్థులకు ఒక టర్నింగ్ పాయింట్ అని చెబుతూ నేను ఇదే కళాశాలలో ఇంటర్ చదివి ఎన్ఐటి ర్యాంక్ సాధించి వరంగల్ లో ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసి గ్రూప్స్ పరీక్షలద్వారా సెలెక్ట్ అయి నేడు కలెక్టర్ ఉద్యోగం చేస్తున్నాను. అంటే అది ట్రినిటీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకుల గొప్పతనమే అని కొనియాడారు. ముఖ్య అతిథులుగా వచ్చినవారు మాట్లాడుతూ... ఇంటర్ విద్య మన జీవితాలని మార్చడం ప్రగతి పథంలో ఉండడానికి విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా సీనియర్ విద్యార్థుల సూచనలతో ముందుకెళ్లి రాబోయే రోజుల్లో బాగా చదివి ఉత్తమ ర్యాంకులు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అధ్యాపకులకు కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని దిశా నిర్దేశం చేశారు. అదేవిదంగా వివిధ బ్రాంచ్ ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు స్వాగత ఉపన్యాసం చేసి పిల్లలకు సూచనలు సలహాలు అందించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థుల కు సాదరంగా స్వాగతం పలికారు. అదే విధంగా గ్రూప్స్ ద్వారా ఉద్యోగాలు సాధించిన కన్నం హరిణి, సందవేణి ప్రియాంక బింగి కీర్తన వారి తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సాంప్రదాయ నృత్యాలతో వివిధ రకాల డాన్సులతో ఆటపాటలతో కేరింతలు కొడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ బ్రాంచిల అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.



## కోలమద్ది గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన మీటర్లను ఉచితంగా అందిస్తాం: విద్యుత్ అధికారులు



**గంభీరావుపేట, జూలై 23 (జనం సాక్షి):**
గంభీరావుపేట మండలం కోలమద్ది గ్రామంలో ఇటీవల జరిగిన షార్ట్ సర్క్యూట్ ఘటనలో కాలిపోయిన విద్యుత్ మీటర్లను బాధిత వినియోగదారులకు ఉచితంగా అందజేస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఘటనలో నష్టపోయిన ప్రతి వినియోగదారికి ఎలాంటి ఛార్జీలు లేకుండా కొత్త విద్యుత్ మీటర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విద్యుత్ సరఫరా త్వరగా సాధారణ స్థితికి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.
అలాగే, విద్యుత్ వినియోగదారులు వైరింగ్, విద్యుత్ పరికరాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఇంజనీర్ టి వేణు మధు, డివిజనల్ ఇంజనీర్ అంజయ్య, అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్ కుమార్ ఉన్నారు

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలి: సీఐటీయూ, రైతు సంఘం డిమాండ్

**శంకరపట్నం జూలై 23 జనంసాక్షి**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలో గురువారం ఈ మూడు సంఘాల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. తాడికల్ గ్రామ శాఖ కార్యదర్శి కొమ్మరాజుల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. ముకుందరెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెలమరెడ్డి రాజిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు మైదంశెట్టి యుగేందర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ సవరణ బిల్లు?2025 కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందని ఆరోపించారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలను విరమించుకోవాలని, రైతు డిస్కామ్‌ను రద్దు చేయాలన్నారు. కేంద్ర విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ద్వారా విద్యుత్ చార్జీలు నిర్ణయించడం, ప్రీపెయిడ్ మీటర్లు, టైమ్ ఆఫ్ డే మీటర్ల అమలు వల్ల రైతులు,




చిన్న పరిశ్రమలు, సామాన్య, మధ్యతరగతి వినియోగదారులపై అదనపు భారం పడుతుందని పేర్కొన్నారు.
రైతాంగానికి, కార్మికులకు నష్టం కలిగించే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేయడం, మహాత్మా గాంధీ పేరు తొలగించి "విబిజి రాంజీ" గా మార్చడం, రాష్ట్రాలపై అధిక ఆర్థిక భారం మోపడం సరికాదని విమర్శించారు. వామపక్షాల పోరాట ఫలితంగానే ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిందని, గ్రామీణ పేదలకు ఇది ఉపాధి భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలోపేతం చేయాల్సింది పోయి బలహీనపరిచే చర్యలు చేపట్టడం దురదృష్టకరమన్నారు.
కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 10న నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇమ్మడి చక్రపాణి, బండి రవి, పప్పు రవి, సంపత్, రజిత, రాగుల స్వామి, బండి ఎల్లయ్య, శంకర్, రాజు, మల్లయ్య, కొమురయ్య, అంజి, రావుల స్వామితో పాటు పలువురు రైతులు, వ్యవసాయ కార్మికులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మారెమ్మ జాతర మహోత్సవం

**జనం సాక్షి రాయికల్ :**
రాయికల్ మండలం అల్లీపూర్ లో మారెమ్మ జాతర గ్రామ పాలక వర్గనీ మరియు గ్రామ కుల సంఘాల పెద్దలు మరియు గ్రామ ప్రజల సమక్షంలో అంగరంగ వైభవం గా నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమీ వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, వార్డు సభ్యులు ప్రశాంత్, గంగాధర్, సాయి కుమార్,రోజా, వనిత, దీపిక సంజీవ్, మరియు కుల సంఘాల పెద్దలు, గ్రామ యువత, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతం,ప్రజా సమస్యలపై ఉద్యమించాలి..

### బిజెపి పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్

**చిగురుమామిడి జులై 23(జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ కుమార్ అధ్యక్షతన గురువారం మండల కార్యవర్గ సమావేశాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సమావేశానికి సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై ఉద్యమాలు, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టి చిగురుమామిడి మండలంలో స్థానిక సమస్యల వాటి పర్కారానికి భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించినట్లు చెప్పారు. సర్ కార్యక్రమంలో బి ఎల్ ఓ 2లు గ్రామాల్లో చురుగ్గా పనిచేయాలని ప్రతి ఒక్క ఓటు నమోదు చేసే విధంగా అధికారు లతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే భారతీయ జనతా పార్టీ లక్ష్యమని, గ్రామీణాభివృద్ధి, దేవాలయ అభివృద్ధి,విద్య, వైద్యం వంటి అంశాల్లో పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కమిటీ నాయకులకు జిల్లా అధ్యక్షుని చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టును ఖండిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ శాంతియుత నిరసన

**గంభీరావుపేట జూలై 23 (జనం సాక్షి);**
గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి గౌడ్ అద్వార్యములో గంభీరావుపేట మండల కేంద్రంలో గల మహాత్మ గాంధీ విగ్రహం ముందు దీక్ష నిరసన చెపట్టారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, న్యాయం కోసం విద్యార్థులు డిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరశన తెలిపితే బిజేపి మోడీ నిరంకుశంగా విద్యార్థులపై విచక్షణంగా పోలిసు బలగాలతో లాటి లతొ బాశ్వవాయువులు ప్రయోగించి చావుదెబ్బలు కొట్టించిన మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన అని ఘాటుగా వాక్యానించారు, ప్రజస్వామ్యంలో ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం అత్యంత ఖండనీయమని పేర్కొన్నారు.
అన్ని వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని భయపెట్టలేరని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి శంకరపట్నం మండల సమస్యలపై దృష్టి సారించాలి

### -కవ్వంపల్లి రాజకీయ డ్రామాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి: బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్

**శంకరపట్నం జూలై 23 జనం సాక్షి**



మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ రాజకీయ డ్రామాలు మానుకుని నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని బీజేపీ శంకరపట్నం మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయాన్ని కాంగ్రెస్ నాయకులు ముట్టడించడం ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించే రాజకీయ ప్రయత్నమేనని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉన్నప్పటికీ, ప్రజల సమస్యలను పక్కనబెట్టి రాజకీయ ప్రదర్శనలు చేయడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతుండటంతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను ఉద్దేశించి స్థానిక సమస్యలపై ఏనుగుల అనిల్ పలు ప్రశ్నలు సంధించారు. శంకరపట్నం మండల ప్రజలకు ఎన్నో ఏళ్లుగా సమస్యగా మారిన ఆర్కండ్ల వాగుకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రతి వర్షాకాలంలో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పారదర్శకత లేదనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా పూర్తి పారదర్శకతతో వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉపయోగపడే అరుంధతి ఫంక్షన్ హాల్ శిథిలావస్థకు చేరినా దాని మరమ్మతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. నల్లవెంకయ్యపల్లి?కేశవపట్నం రహదారి పనులు ఇప్పటికీ పూర్తికాకపోవడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులు వర్షాభావం, సాగునీటి సమస్యలతో ఆందోళన చెందుతున్న నేపథ్యంలో కాలువల ద్వారా నీటి సరఫరా, పంటల పరిస్థితిపై క్షేత్రస్థాయి సమీక్ష, రైతులకు భరోసా కల్పించడం ఎమ్మెల్యే బాధ్యత కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, మానకొండూరు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులు, ఎన్నికల హామీల అమలు, శంకరపట్నం మండల సమస్యలపై ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు సవాల్ విసిరారు. బీజేపీ అన్ని అంశాలపై ప్రజల సమక్షంలో చర్చకు సిద్ధంగా ఉందని, కాంగ్రెస్ కూడా సిద్ధమైతే తేదీ, వేదిక నిర్ణయించాలని ఏనుగుల అనిల్ పేర్కొన్నారు.

# పాఠశాల విద్యార్థుల వ్యవసాయ క్షేత్రాల సందర్శన

**చందుర్తి ( జనం సాక్షి ):**
మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ క్షేత్ర విద్యా సందర్శన వినూత్న కార్యక్రమంకు గురువారం శ్రీకారం చుట్టింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత నేతృత్వంలో సమీపంలోని వరి పొలాల క్షేత్రానికి విద్యార్థులను తీసుకెళ్లారు. పంట సాగు విధానం, కర్షకులు,వ్యవసాయ కూలీలు పడే కష్టం గురించి ప్రత్యక్షంగా చూపించి వివరించారు. ఆహార ధాన్యాల విలువ, కర్షకుల ప్రాముఖ్యత, వ్యవసాయ రంగం మన జీవితానికి ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా అర్థం అయ్యే రీతిలో అవగాహన కల్పించారు.అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ రంగానికి చెందినవారేనని గుర్తుచేస్తూ, వారి కష్టానికి గౌరవం ఇవ్వడం, ఆహారాన్ని వృథా చేయకూడదనే భావనను విద్యార్థులలో నాటే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా రైతుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు స్వయంగా వరి నాట్లు నాటుతూ వ్యవసాయ ప్రక్రియను ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. నేల తయారీ, నారు పెంపకం, వరి నాట్ల విధానం, నీటి నిర్వహణ, రైతులు ఎదుర్కొనే కష్టాలు వంటి అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్లు అలాగే ఈ కార్యక్రమం



ద్వారా విద్యార్థుల్లో వ్యవసాయం పట్ల గౌరవ భావం, రైతుల శ్రమ విలువ, ప్రకృతి పరిరక్షణ, అనుభవాత్మక అభ్యాసం వంటి విలువలు పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని వరి నాట్లు నాటడం ద్వారా వినూత్నమైన అభ్యాస అనుభవాన్ని పొందగా తల్లిదండ్రులు, రైతులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.ఈ క్షేత్ర పర్యటన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత తో ఉపాధ్యాయులు రాచకొండ ప్రసాద్, రాకం రవి కుమార్, కాపిల్ల నరేష్, స్వప్న, శైలజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ అరెస్టు అప్రజాస్వామికం

## - మాజీ జడ్పీటీసీ నాగం కుమార్

**చందుర్తి ( జనం సాక్షి ):**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టుకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ మాట్లాడుతు నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులపై లాఠీచార్జి చేయించడం, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీని అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపి భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టె ప్రభాకర్, నాయకులు చింతపంటి రామస్వామి, కనకరాజు,పులి సత్యం, దూది శ్రీనివాస్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అరెస్టులకు కాంగ్రెస్ పార్టీ నిరసన

**బోయినపల్లి, జూలై 23 (జనం సాక్షి)**
ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బోయినపల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత ధర్నా నిర్వహించాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మనబోయిన సుధీన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి లక్ష్మీపతి గౌడ్, సెస్ డైరెక్టర్ సుధాకర్, సర్పంచులు నల్ల మోహన్, భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి సిద్ధాంతాలకు విరుద్ధంగా పనిచేసిన వారిపై సస్పెన్షన్ చర్యలు

**గంభీరావుపేట, జూలై 23 (జనం సాక్షి);**
కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన గంభీరావుపేట మండలానికి చెందిన ఓరుగంటి నర్సింలు, గంగి స్వామి, సయ్యద్ నుజరాతుల్లా హుస్సేన్, ఎలుక రాజు, కార్యకర్తలపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.


Email: [illegible]
Mobile: 9985216306
8328004425
DISTRICT CONGRESS COMMITTEE
RAJANNA SIRCILLA
SANGEETHAM SRINIVAS
President
Date: 23-07-2026

Subject: Anti-Party Activities – Unsatisfactory Reply to the Show Cause Notices – Suspension from the Party – Reg.

The District Congress Committee has thoroughly examined the explanations submitted by the following members in response to the show cause notices issued to them for indulging in activities against party discipline:

1. Mr. [illegible]
2. Mr. Eluka Raju
3. Mr. Syed [illegible] Hussaini
4. Mr. Gangi Swamy

Upon careful consideration, the District Congress Committee has found that the explanations submitted are not satisfactory. It has also been established that their actions were against the interests, discipline, and principles of the Indian National Congress.

Therefore, as per the decision of the District Congress Committee, the abovementioned members are hereby suspended from the primary membership of the Indian National Congress with immediate effect, pending further disciplinary proceedings.

These orders come into force with immediate effect.

President
Sangeetham Srinivas

[illegible] SIRCILLA-[illegible]
Dist: Rajanna Sircilla.

పార్టీ క్రమశిక్షణను ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పనిసరిగా పాటించాలని, పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై భవిష్యత్తులో కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని సంగీతం శ్రీనివాస్ హెచ్చరించారు. పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# రుద్రంగి మండల కాంగ్రెస్ నాయకుల శాంతియుత ధర్నా

రుద్రంగి జూలై 23 (జనం సాక్షి)
ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ రుద్రంగి మండల కాంగ్రెస్ నాయకులు గురువారం శాంతియుతంగా ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశంలో విద్యార్థుల గొంతు నొక్కే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు.విద్యార్థుల పక్షాన నిలబడి ప్రశ్నించిన రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని ఆరోపించారు.వెంటనే వారిని విడుదల చేయాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చేలుకల తిరుపతి,సర్పంచ్ గండి నారాయణ,తదితర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు పొలంలో హ్యాపీ బర్త్డే కేటీఆర్ రాసిన రైతు రాజమల్లు అంజలి

**ముస్తాబాద్ జులై 23 (జనం సాక్షి)**



ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో వ్యవసాయ రైతు నాయకులు కొమ్మటి అంజలి రాజమల్లు తన వ్యవసాయ పొలంలో తన అభిమాన నాయకుడు బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి జన్మదిన సందర్భంగా తన వ్యవసాయ పొలంలో హ్యాపీ బర్త్డే కేటీఆర్ అని రాసి తన అభిమానాన్ని చాటుకున్నాడు కేటీఆర్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకున్నాడరు. కేటీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉండిపోయాడు రాష్ట్రంలో కేటీఆర్ అంటే ఎంతోమంది అభిమానులు ఉన్నారు. దేశంలోని ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం తన అభిమాన నాయకుడు కేసీఆర్ గారి పేరు కేటీఆర్ గారి పేరు రాసి వరి పనులు మొదలుపెట్టి పంటలు పండిస్తాడు తన అభిమాన నాయకులు ఏదో విధంగా తృప్తి పరుస్తాడు .

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నేతలు

శంకరపట్నం జూలై 23 జనం సాక్షి
మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మహమ్మద్ మహబూబ్ అలీ కుమారుడు యూనస్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, గురువారం టీడీపీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించారు.
తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అడ్‌హాక్ కమిటీ సభ్యుడు మోరే ప్రభాకర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మహబూబ్ అలీ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మోరే ప్రభాకర్ మాట్లాడుతూ యూనస్ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. టిడిపి నాయకుడు మహబూబ్ అలీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం, బలగమని ఆయన అన్నారు.ఈ విషాద ఘటనను టీడీపీ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు వంచె శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, అలాగే మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి కూడా సమాచారం అందించామని తెలిపారు. పార్టీ అధిష్ఠానం కుటుంబానికి అండగా నిలుస్తుందని



పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో సాబీర్, కదిరే కొమురయ్య, దసరాపు సాగర్, వీరమల్లు, సమ్మయ్య, కొమురయ్యతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీణవంక గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

## బొంతుపల్లి గ్రామంలో బస్ సర్వీసును ప్రారంభించిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు

**వీణవంక జులై 23 (జనం సాక్షి)**
వీణవంక తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించామని,మహిళల చుట్టే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు పథకాలు అమలు చేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం రోజున జమ్మికుంట,వీణవంక మండల కేంద్రం నుండి గద్దపాక వరకు నడిచే ఆర్టీసీ బస్ సర్వీసును బొంతుపల్లి గ్రామంలో ఒడితల ప్రణవ్ బాబు,బొంతుపల్లి గ్రామ సర్పంచ్ బావు సంపత్ లు కలసి గురువారం రోజున రిబ్బన్ కట్ చేసి బొంతుపల్లి,గన్ముకుల రెండు గ్రామాల్లో ఆర్టీసీ బస్సును గురువారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రణవ్ బాబు కు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు, గ్రామస్తులు ప్రణవ్ బాబుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రణవ్ బాబు మహిళలతో కలిసి టికెట్ తీసుకొని బస్ లో ప్రయాణించారు.ప్రభుత్వ పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని మహిళలను అడగగా అందుతున్నాయని చాలా సంతోషంగా ఉన్నామని వారు అన్నారు.ఇదే గ్రామంలో 8 లక్షల ఎస్డియఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టును ప్రణవ్ బాబు



ప్రారంభించారు.ఈ కల్వర్టు ద్వారా సుమారు 60 ఎకరాల పై చిలుకు రైతులకు ఇది ఉపయోగపడుతుందని ,ఈ విషయంపై హుజురాబాద్ ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంజూరు చేపించిన ప్రణవ్ బాబు కు గ్రామస్థులు,రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రణవ్ బాబు మాట్లాడుతూ కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళు న్నారని ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు ప్రయోజనం చేకూరే పనులు చేస్తున్నామని,గ్రామాల్లో రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని దీన్ని గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.ఆర్టీసీ బస్సు సర్వీసు మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా ఇంచార్జి మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘు పాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి,చిన్నాల ఐలయ్య యాదవ్,గంగాడి తిరుపతి రెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్,ఆయా గ్రామాల సర్పంచులు బావు సంపత్, జడల శ్రీకాంత్,సరోజన మధుకర్ రెడ్డి,అందే శ్రీమతి కుమార్,నాయకులు మేకల ఎల్లారెడ్డి,రాజుకుమార్, పానుగంటి మధుకర్,పర్లపల్లి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి రషీద్,శ్రీపతి రెడ్డి,మాదాసి సునీల్, సతీష్ ,వావిలీల సత్యనారాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,జైపాల్ రెడ్డి,కోమల్ రెడ్డి,సంపత్,చదువు జితేందర్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక విద్య రంగ సమస్యలపై కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**వీణవంక జూలై 23 (జనం సాక్షి)**
వీణవంక విద్య రంగానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా,కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని,వారి దిష్టిబొమ్మలను గురువారం మండల కేంద్రంలో దహనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ దేశంలో విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని విద్యా విధానాలను అమలు చేయాలని విద్యారంగానికి తగిన ప్రధాన కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్,గంగాడి రాజిరెడ్డి,చిన్నాల ఐలయ్య యాదవ్,గంగాడి తిరుపతిరెడ్డి, సత్యనారాయణ, సర్పంచులు జడల శ్రీకాంత్,డైరెక్టర్లు మాదాసి సునీల్,శ్రీపతి రెడ్డి, నాయకులు మేకల ఎల్లారెడ్డి,నల్ల కొండల్ రెడ్డి,కంకణాల జగన్ రెడ్డి,మేక శ్రీనివాస్,పానుగంటి మధుకర్, జైపాల్ రెడ్డి,రామ్ రెడ్డి,కిరణ్,పర్లపల్లి రమేష్, గట్టయ్య,సంపత్,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్షల వ్యవహారంలో కేంద్రం పూర్తిగా విఫలమైంది

## నీట్ వ్యవహారంపై కాంగ్రెస్ నిరసన

## ప్రధాని మోడీ, కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ దిష్టిబొమ్మల దగ్ధం

**సిరిసిల్ల టౌన్ జులై 23 (జనంసాక్షి)**
రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలో నీట్ పరీక్షల వ్యవహారం, విద్యార్థులపై జరిగిన పోలీసుల లాఠీచార్జీని నిరసిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ చేపట్టిన కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు లు మాట్లాడుతూ, నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పరీక్షల వ్యవహారంలో విద్యార్థులకు జరిగిన అన్యాయంపై దేశవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులు, ప్రతిపక్ష నాయకులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం పోలీసులతో లాఠీచార్జీ చేయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శించారు.ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు ప్రజల తరఫున ప్రశ్నిస్తుందని, విద్యార్థులు, నిరుద్యోగులు, సామాన్య ప్రజలకు అన్యాయం జరిగితే ఉద్యమాలు కొనసాగిస్తామని సంగీతం శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా భయపడబోమని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామనిహెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆడెపు చంద్రకళ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, కౌన్సిలర్లు లింగంపల్లి గంగరాజు, బొద్దుల శీను, కూరపాటి శ్రీశైలం, అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వేముల దామోదర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఏం డి రియాజ్, నాయకులు రాగుల రాములు, ఆడెపు ప్రసాద్, బొప్ప దేవయ్య, విప్పపూల లక్ష్మణ్, సబ్బని వేణు, వెల్దండి దేవదాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల దేవరాజ్, వార్డు అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్-1 డిపో నుంచి

# అరుణాచల-రామేశ్వరం తీర్థయాత్రకు సూపర్ లగ్జరీ బస్సు

**కరీంనగర్ టౌన్, జూలై 23,(జనం సాక్షి)**
భక్తుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కరీంనగర్-1 డిపో ఆధ్వర్యంలో అరుణాచలం?రామేశ్వరం పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీమతి ఐ. విజయ మాధురి తెలిపారు.తీర్థయాత్రల ప్రత్యేక టూర్లో భాగంగా ఈ బస్సు జూలై 26, 2026 (ఆదివారం) సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ బస్టాండ్ నుంచి బయలుదేరనుంది. ఈ యాత్రలో దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన కాణిపాకం, కంచి (రెండు ప్రముఖ ఆలయాలు), అరుణాచలం, శ్రీరంగం, మదురై, రామేశ్వరం, జోగులాంబ ఆలయాలను సందర్శించేలా ప్రణాళిక రూపొందించారు.యాత్రికులు ప్రతి క్షేత్రంలో ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. యాత్ర ముగిసిన అనంతరం జూలై 31 సాయంత్రానికి బస్సు తిరిగి కరీంనగర్ చేరుకుంటుంది.ఈ ప్రత్యేక తీర్థయాత్రకు పెద్దలకు రూ.7,300, పిల్లలకు రూ.5,475గా చార్జీ నిర్ణయించినట్లు డిపో మేనేజర్ వెల్లడించారు. పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆసక్తి గల భక్తులు ముందస్తుగా తమ సీట్లను రిజర్వేషన్ చేసుకోవాలని సూచించారు.యాత్రకు సంబంధించిన పూర్తి వివరాలు, బుకింగ్ మరియు ఇతర సమాచారం కోసం 73828 49352, 99592 25920 నంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ శ్రీమతి ఐ. విజయ మాధురి కోరారు.



# నూతన కార్యవర్గం ఎన్నిక..

## అధ్యక్షులుగా పిన్నింటి హనుమాన్లు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జులై 23 (జనంసాక్షి)**
వేములవాడలోని పోచమ్మ వీధిలో గల శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు బుధవారం నిర్వహించారు.అధ్యక్షులుగా పిన్నింటి హన్మాండ్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.2014 నుండి 2026 వరకు ఎలక్షన్ ద్వారా అధ్యక్షునిగా ఎన్నికైన పిన్నింటి హన్మాండ్లును మరోసారి సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల నాగరాజు, కోశాధికారిగా దయ్యాల శ్రీనివాస్ తో మిగతా కార్యవర్గం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.ఇ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రాజరాజేశ్వరి వ్యాపార సంఘం గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, యెల్ల పోశెట్టి నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కాసారపు లక్ష్మణ్,చేని ఎల్లపతి, బెంద్రనీ తిరుపతిరెడ్డి, వంగల శ్రీధర్,బొడ్ల రమేష్,ముద్రకొల లింబాద్రి,సభ్యులు పాల్గొన్నారు.



# ప్రక్రియ (సర్) పై వొడితల ప్రణవ్ సమీక్ష

**హుజురాబాద్, జూలై 23 (జనం సాక్షి )**
హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ మండల, పట్టణ బిఎల్ఏలతో సమగ్ర ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ (సర్) పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఇప్పటివరకు వార్డు, గ్రామాల్లో మ్యాపింగ్, అన్ మ్యాపింగ్ సంబంధించి పూర్తి వివరాలు బిఎల్ఏ దగ్గర ఉండాలని, సమస్యలు ఉన్న దగ్గర సంబంధిత కో ఆర్డినేటర్లకు సమాచారం అందజేయాలని,త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేసి హుజురాబాద్ నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, మండల, పట్టణ అధ్యక్షులు, వార్డ్ అధ్యక్షులు, బిఎల్ఏలు పాల్గొన్నారు.



## మహిళల కోరిక మేరకు ముప్పిరితోటకు బస్సు..!

### ప్రభుత్వ విప్ విజయరమణారావు..





**పెద్దపల్లి,జూలై 23(జనంసాక్షి) :** రెండున్నర ఏళ్ల క్రితం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ముప్పిరితోట గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. గురువారం ముప్పిరి తోటలో డిపో మేనేజర్ కవిత తో కలిసి విప్ విజయ రమణారావు గోదావరిఖని నుండి ముప్పిరితోట మీదుగా గర్రెపల్లి వరకు నడిచే ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో పాలకులు వచ్చినప్పటికీ పెద్దపల్లిలో ఆర్టీసీ డిపో ఏర్పాటుకు ప్రయత్నించిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి మెప్పించడం వల్లే 2024 డిసెంబర్ లో పెద్దపల్లి లో నిర్వహించిన బహిరంగ సభలో బస్సు డిపో ఏర్పాటుకు ప్రకటన చేశారని చెప్పారు. రానున్న రెండు మాసాల్లో దేవి నవరాత్రుల ఉత్సవాల్లో పెద్దపల్లిలో బస్సు డిపోను ప్రారంభం చేసుకొని నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామన్నారు. మాటతప్పే అలవాటు లేదని, ప్రజల అవసరాలను గుర్తించి నిరంతరం పనిచేస్తానని చెప్పారు. రూ. 12కోట్ల నిధులతో ఈ గ్రామం మీదుగా నిర్మాణం చేపడుతున్న డబుల్ రోడ్డు పనులను రెండు మాసాల్లో పూర్తి చేయిస్తానన్నారు. గ్రామాల్లో ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు, ఆరు మాసాల్లో రాష్ట్రంలో మూడు లక్షల పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సర్పంచ్ మారం రాయమల్లు, తహసిల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కర్ రావు, నాయకులు రామిడి వెంకట్రామిరెడ్డి,సమా రాజేశ్వర్ రెడ్డి,సంతోష్‌రావు, వెంకటేశ్వర రావు, దేవరాజు, లాలయ్య,పలు గ్రామాల సర్పంచులు,మహిళలు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## నాచావుకు నరేంద్ర మోడి కారణం అంటూ సూసైడ్ నోట్ రాసి ఊరివేసుకొని యువకుడి మృతి



**ఎల్లారెడ్డిపేట, జులై 23, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో నా చావుకు నరేంద్ర మోడి కారణం అని పోలీసులకు సూసైడ్ నోటు రాసి ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన పిట్ల వంశీ (25) ఇంట్లో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తను చనిపోయే ముందు సూసైడ్ నోటు రాసి అందులో తన చావుకు ఎవరు కారణం కాదని కేవలం ప్రధానమంత్రి కారణమని అందులో పేర్కొన్నారు. అదేవిధంగా తన దహన సంస్కరణలు యాధావిదంగా నిర్వహించాలని అందులో కోరాడు. పోలీసులు ఘటన చోటుకు చేరుకొని డెబ్ బాడీని కిందకు దించి పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సూసైడ్ నోటు స్వాధీనం చేసుకొని కేసును పరిశీలిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం..

### - బీజేపీ సీనియర్ నాయకురాలు సోమారపు లావణ్య..



గోదావరిఖని, జనంసాక్షి: రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కేంద్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను బీజేపీ సీనియర్ నాయకురాలు సోమారపు లావణ్య తీవ్రంగా ఖండించారు. విద్యార్థులను కృత్రిమంగా ఉద్యమాల పేరుతో రెచ్చగొట్టి బీజేపీ నాయకత్వాన్ని విమర్శించడం కాంగ్రెస్ పార్టీ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని ఆమె అన్నారు. నీట్ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడం సరైన విధానం కాదని, ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు బాధ్యతాయుతంగా లేవని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీరును గమనిస్తున్నారని, భవిష్యత్తులో ఆ పార్టీని నామరూపాలు లేకుండా తిప్పికొడతారని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ వేదికపై భారతదేశం గర్వించదగ్గ స్థానాన్ని సంపాదించుకుందని లావణ్య పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం, ప్రధాని మోదీపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించబోమని, కాంగ్రెస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు.



## ఐఐఐటికి ఎంపికైన విద్యార్థికి ట్యాబ్ అందజేత

**ఎల్లారెడ్డిపేట, జులై 23, (జనంసాక్షి) :** కేటిఆర్ జన్మదిన ముందస్తు వేడుకల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామానికి చెందిన శ్రీరామోజి అఖిల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదవ తరగతి చదివి బాసర ఐఐఐటిలో సీటు సాధించాడు. ఐఐఐటిలో సీటు సంపాదించిన అఖిల్‌కు 20వేల రూపాయల ట్యాబ్‌ను అఖిల్‌కు ఆయన అందజేశారు. అఖిల్ తండ్రి శ్రీరామోజీ లక్ష్మణ్ కులవృత్తి చేసుకోగా, తల్లి లక్ష్మి బీడి కార్మికురాలుగా పనిచేస్తూ అఖిల్‌ను చదివించినందుకు వారిని సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడ్డు రాజు, దయాకర్‌రెడ్డి, మార్పు బాలచందర్‌రెడ్డి, కోడుముంజ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాదివి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి..

### - సింగరేణి అధికారులతో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సమీక్ష..

గోదావరిఖని, జనంసాక్షి: రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సింగరేణి అధికారులతో రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ సమీక్షా సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరిఖని చౌరస్తాలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, సంబంధిత ప్రాంతాల్లో రహదారులను వెంటనే అభివృద్ధి చేయాలని ఆదేశించారు. అలాగే సింగరేణి ఖాళీ క్వార్టర్ల పరిసరాల్లో పెరిగిపోయిన చెట్లు, పొదలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. ఖాళీ క్వార్టర్లు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ సింగరేణి పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్, సింగరేణి వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.





## కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**సుల్తానాబాద్,జూలై 23(జనంసాక్షి) :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో టీఎస్ టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చిరుమిల్ల రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం చిరుమిళ్ళ రాకేష్ మాట్లాడుతూ. ఢిల్లీలో నీట్ విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జ్ కు వ్యతిరేకంగా సంబరాలు ఇంట్లో చేసుకోవడం కాదు ప్రజల కోసం చేసుకోవాలని, ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని కేటీఆర్ చేపట్టనున్నారన్నారు. ఢిల్లీలో విద్యార్థులు ధర్నా చేస్తుంటే ముందు నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో ధర్నా చేసే ధైర్యం లేక ఎక్కడో మూలకు కొడంగల్ లో ధర్నా చేయడం సిగ్గుచేటన్నారు. రైతుల ధాన్యం కేంద్రం కొనుగోలు చేయకపోతే ఢిల్లీలో కెసిఆర్ ధర్మ చేశారని కానీ ముఖ్యమంత్రి గల్లీలో చేస్తున్నారని కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ఇద్దరు కలిసి కల్లబొలి కథనాలు చెబుతున్నారని అన్నారు. కేంద్రం నీట్ ఎగ్జామ్ లో ఫెయిల్ అయిందని రాష్ట్రం గ్రూప్ గ్రూప్ ఎగ్జామ్ లో ఫెయిల్ అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, మాజీ ఎంపిటిసి సూ ర శ్యామ్, తిప్పారు దయాకర్, పసడ్ల సంపత్, గందే మల్లికార్జున్, రాకేష్, బండి సంపత్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అయిత రాజు పల్లి లో 100% ఎస్ ఐ ఆర్ పూర్తి



**సుల్తానాబాద్,జూలై 23(జనంసాక్షి) :** మండలంలోని ఐతరాజు పల్లి గ్రామంలో 100% ఎస్ ఐ ఆర్ పూర్తి అయినట్లు సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ తెలిపారు. బుధవారం గ్రామ పంచాయతీలో బీ ఎల్ ఓ లు శ్రీలత, మాధవి లను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం ఇచ్చిన సమయం కంటే ముందే పూర్తి చేయడంతో తమ గ్రామంలో పూర్తిగా ఓటర్ల జాబితా పూర్తయిందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి భాస్కర్ రెడ్డి,జిపిఓ సృజన కారబోర్ భాస్కర్ రెడ్డి,రమణాచారి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## హరితహర భాగంలో వెంకటేశ్వర్ల గుట్ట దగ్గర మొక్కలు నాటిన సర్పంచ్

**ఎల్లారెడ్డిపేట, జులై 23, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గల వెంకటేశ్వర్ల గుట్ట దగ్గర గురువారం హరిత హారంలో భాగంగా సర్పంచ్ గీతాంజలి శ్రీనివాస్‌రెడ్డి, పాలకవర్గం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రారెడ్డి, పద్మరెడ్డి, రజిత, దేవవ్వ, మంగ, కార్యదర్శి సంతోష్, అంగన్వాడీ టీచర్లు, నాయకులు ల్యాగల సతీష్‌రెడ్డి, శ్రీబాబు రాకేష్‌లు పాల్గొన్నారు.



# సినీ నేపథ్య గాయని జానకికి నివాళులు..

## - గోదావరి కళా సంఘాల సమాఖ్య..

**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్‌లో సినీ నేపథ్య గాయని ఎస్.జానకి సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జానకి చిత్రపటానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో జానకి ఆలపించిన గీతాలను గుర్తు చేసుకున్నారు. దాదాపు 50వేల వరకు ఆమె వివిధ భాషలలో పాటలను ఆలపించారు. నాలుగుసార్లు జాతీయ అవార్డులను అందుకున్నారు. 40 సంవత్సరాల నుండి సినిమా పాటలను భక్తి గీతాలను ఆమె ఆలపించారు. భారతీయ సినీ సంగీతానికి ఆమె చేసిన సేవలు మరువలేవని కళాకారులు అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న గొప్ప గాయని జానకి అని వారు పేర్కొన్నారు. సంతాప సభలో కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య, ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పానుగంటి అంజలి,



కారుపాకల మాధవి,బాలాజీ,సంస్థ కళాకారులు లెల్లెల వెంకటేశ్వరరావు,శిల్పి కళా సంస్థ వ్యవస్థాపకులు మేకప్ అంజిబాబు, కృషి కళా సంస్థ డాన్స్ మాస్టర్ బీరుక లక్ష్మణ్,నటరాజ నృత్య నికేతన్ దుర్గం రాజేశ్వరరావు,శ్రీరామ భక్త హనుమాన్ భజన మండలి అధ్యక్షులు పానుగంటి మధునయ్య,శ్రీ లక్ష్మీనరసింహ కళామండలి సభ్యులు జుంజుపల్లి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**అంతర్గాం, జనంసాక్షి:** రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ గురువారం పాలకుర్తి మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల సర్పంచ్‌లు,సంబంధిత శాఖల అధికారులు,ముఖ్య నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణే బీఎంఎస్ ధ్యేయం..

**- బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి..**

**- సింగరేణి వ్యాప్తంగా 72వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..**



గోదావరిఖని, జనంసాక్షి:
దేశంలో అతిపెద్ద కార్మిక సంఘమైన భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖనిలోని బీఎంఎస్ కేంద్ర కార్యాలయం, ఓసీపీ-5 గని సహా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, విభాగాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి మాట్లాడుతూ, 1955 జూలై 23న పూజ్యనీయ దత్తోపంత్ ఠేంగడి భోపాల్‌లో స్థాపించిన భారతీయ మజ్దూర్ సంఘ్ నేడు దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఎదిగిందని తెలిపారు. బీఎంఎస్ సిద్ధాంతమైన 'దేశ్ హిత్ మే కరేంగే కామ్-కామ్ కా లేంగే పూరా దామ్' నినాదాన్ని ఆచరణలో పెట్టుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన వేతనాలు,సామాజిక భద్రత,సురక్షితమైన పని వాతావరణం,పరిశ్రమల అభివృద్ధి, దేశ ప్రగతి కోసం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం, 12వ వేజ్ బోర్డు తక్షణ ఏర్పాటు, కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం,పెన్షనర్ల సమస్యల పరిష్కారం,ఉద్యోగుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై బీఎంఎస్ రాజీలేని పోరాటం కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణిలోని అన్ని గనులు,శాఖల్లో బీఎంఎస్ పతాకావిష్కరణ,మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి,కార్మిక సమావేశాలు,స్వీట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించగా, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ కేంద్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వై.సారంగపాణి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆకుల హరిన్, కేంద్ర కోశాధికారి సాయవేన సతీష్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ కర్రవుల మహేష్, కార్యదర్శి మేడ రామ్మూర్తి, నాయకులు ఎల్లావుల కోటయ్య, అజయ్, నాగరాజు, సంగని సాంబయ్య, వెంకటేష్, ప్రసాద్, కుమార్, కల్వల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవాలయాన్ని అద్భుతంగా నిర్మిస్తాం..

## - రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి:**
పట్టణంలోని మెయిన్ చౌరస్తాలోని పోచమ్మ ఆలయాన్ని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాదాయ శాఖ ద్వారా సుమారు రూ.40 లక్షల నిధులతో పోచమ్మ తల్లి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా, భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, అవసరమైతే అదనపు నిధులు సమకూర్చి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. 'పోచమ్మ తల్లి ఆలయం ఈ ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా ఆధునిక సదుపాయాలతో ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తాం. నిర్మాణ వ్యయంలో ఎలాంటి వెనుకడుగు వేయం'అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం పోచమ్మతల్లి దేవాలయ నూతన నిర్మాణానికి సంబంధించిన నమూనా చిత్రాన్ని (మోడల్ డిజైన్) ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్‌లో హమాలీల దౌర్జన్యాలు పెరిగిపోయాయి..

**- రైతుల తెచ్చిన కూరగాయల గంపలపై ఎగబడి తీసుకుంటున్నారు..**

**- సింటికేట్ ఎత్తివేస్తేనే రేట్లు పెంచుతాం..**

**- హెూల్‌సేల్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు దుండె మల్లేష్..**

గోదావరిఖని, జనంసాక్షి:
స్థానిక కూరగాయల మార్కెట్‌లో హమాలీల సిండికేట్‌ను ఎత్తివేస్తేనే రేట్లు పెంచుతామని హోల్‌సేల్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు దుండే మల్లేష్, పారిపెల్లి సదానందం తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. హమాలీల సిండికేట్ విధానం మూలంగా హోల్‌సేల్ వ్యాపారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిండికేట్ విధానం కారణంగా 30గంపలు మోసిన..3గంపలు మోసిన ఓకే వేతనం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. హమాలీలు కూడా 50 మంది ఉంటే 30,40 మంది మాత్రమే పనులకు రావడం జరుగుతుందని తెలిపారు. మార్కెట్‌లో హమాలీల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని, రైతుల గంపలపై ఎగబడి దాదాపు ఒక్కో హమాలీ 10కిలోల కూరగాయలు తీసుకోవడం జరుగుతుందని ఆరోపించారు. ఇదివరకు హమాలీలు తీసిన కూరగాయలను కలెక్ట్ చేస్తే రెండు లారీల లోడ్ అయ్యిందని,అందుకు సంబంధించిన వీడియోలు కూడా తమ వద్ద ఉన్నాయని చెప్పారు. రైతులు కష్టపడి పండించి మార్కెట్ తీసుకువచ్చిన లారీల నుండి లోడ్‌ను దించడానికి హమాలీలు రావడం లేదని, రైతులే దించుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని తెలిపారు. అందుకే హమాలీల సిండికేట్ ఎత్తివేస్తే తప్పా రేట్లు పెంచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సమావేశంలో హోల్‌సేల్ వ్యాపారుల సంఘం నాయకులు కుసుమ రవి,నల్ల రవీందర్,జక్కుల లక్ష్మణ్,రవికుమార్,ఆడేపు రాజు,అనిల్ కుమార్,శ్రీనివాస్, ఆన్ను,సంతోష్,మల్లేష్,అఫ్జల్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని' ఆటో డ్రైవర్లకు అండగా వీహెచ్ఆర్ ఫౌండేషన్..

**- రూ.4.20లక్షల ఆర్థిక సహాయం అందించిన హరీష్‌రెడ్డి..**

గోదావరిఖని, జనంసాక్షి:
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా ఆటోడ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి అన్నారు. గోదావరిఖని మార్కండేయకాలనీలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్-డే సందర్భంగా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక చేయూత అందిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు జీవనోపాధి లేకుండా చేశారని అన్నారు. వారికి ఏడాదికి 12,000 ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖం చాటేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్,తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కౌశిక్ హరి, మాజీ ఎంపీపీ వ్యాల్ల అనసూయ రామిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్యయాదవ్, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు కర్క సుజాత,తోకల రమేష్, శ్రీరామోజు మహేష్, నిమ్మరాజుల రవి,ఎండి జాహిద్ పాష,పోలాడి శ్రీనివాసరావు, రవినాయక్,బూరుగు వంశీకృష్ణ, ఉదయ్, నూతి రాజ్‌కుమార్, కరాటే రాములు,కొండ సురేష్,పోయిల రవి,మాజీ కార్పొరేటర్లు,మాజీ సర్పంచులు,బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా..

**- ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సవాల్..**

**- గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధం..**

**గోదావరిఖని, జనంసాక్షి:**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం 10 వేల ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని, అలాంటప్పుడు 70వేల ఉద్యోగాలు ఇచ్చామని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో 70వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేసి నియామకాలు పూర్తి చేసినట్లు నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధమని ఆయన ప్రకటించారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు లేదని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం



ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బీఆర్ఎస్ నాయకులు వ్యాల హరీష్‌రెడ్డి, కౌశిక హరి,నడిపల్లి మురళీధర్‌రావుతో కలిసి చందర్ మాట్లాడారుబీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే దాదాపు 60వేల ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు వచ్చినా వాటిని కాంగ్రెస్ సాధనగా చెప్పుకోవడం సరైంది కాదన్నారు. ఉద్యోగాల నియామకాలపై ఎప్పుడైనా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బహిరంగ చర్చకు తాము సిద్ధమని, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కూడా సిద్ధంగా రావాలని సవాల్ విసిరారు కేటీఆర్‌ను రాజీనామా చేయాలని వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో సాగునీటి పరిస్థితిపై కూడా చందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. రెండున్నరేళ్ల క్రితం గోదావరి నది సముద్రాన్ని తలపించేలా ఉండేదని, ప్రస్తుతం ఎండిపోయిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు. కన్నేపల్లి పంప్‌హౌస్ ద్వారా నీటి సరఫరా ప్రారంభించేలా ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు సూచిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, రాజకీయ ప్రచారాల కోసం అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.